మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
శనివారం
18-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 290
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

కార్తీక మాసం, శనివారం, తిథి. పంచమి ఉ.09.18 వరకు, నక్షత్రం: ఉత్తరాషాడ, ఉ:01.17 వరకు, వర్జ్యం: ఉ.03.53-05.24 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.55-08.40 వరకు, రాహుకాలం: ఉ.09.13-10.37 వరకు

డీప్ ఫేక్‌లను సృష్టిస్తున్నారు

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను దుర్వినియోగం చేస్తున్నారు

కృత్రిమ మేధను దుర్వినియోగం చేస్తున్నారు

డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించడం ఆందోళనకరం

ప్రజలకు మీడియా అవగాహన కల్పించాలి

'దివాలీ మిలన్' కార్యక్రమంలో మోదీ

న్యూఢిల్లీ, నవంబర్ 17 : 'డీప్ ఫేక్‌లను' సృష్టించి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను దుర్వినియోగం చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించడం పెను ఆందోళన కరమని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ప్రజలకు మీడియా అవగాహన కల్పించాలని కోరారు. దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'దివాలీ మిలన్' కార్యక్రమా నికి హాజరైన మోదీ.. పాత్రికేయులను ఉద్దేశించి ప్రసంగించా రు. ఈ మధ్యే ఓ వీడియో చూశా. అందులో నేను గర్బా పాట పాడుతున్నట్లు ఉంది. ఇలాంటివి ఆన్‌లైన్‌లో ఎన్నో వీడియోలు ఉన్నాయి. డీప్‌ఫేక్ ఆందోళనకరమైన సమస్యగా మారింది. మనందరికీ ఇది చాలా సమస్యలు సృష్టిస్తుంది. అందువల్ల ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకో వాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ..మిగతా 2లో



మా తొలి లక్ష్యం.. మహాలక్ష్మి పథకం

హిందువులకు భగవత్ గీత, ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్‌లకు బైబిల్ మా మేనిఫెస్టో

మొత్తం 36 అంశాలతో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేసిన ఖర్గే

హైదరాబాద్, నవంబర్ 17 (మనం న్యూస్): తెలంగాణ ప్రజల బాగు కోసమే కాంగ్రెస్ మేనిఫెస్టో అని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. శుక్రవారం 36 అంశాలతో తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టోను ఖర్గే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ ..మిగతా 2లో



నేడు తెలంగాణకు అమిత్ షా

అమిత్ షా షెడ్యూల్‌లో మార్పులు

హైదరాబాద్, నవంబర్ 17 (మనం న్యూస్): కేంద్ర హోంమం త్రి అమిత్ షా తెలంగాణ పర్యటన షెడ్యూల్లో మార్పులు చోటు చేసు కున్నాయి. నేడు మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేట విమానాశ్ర యంకు చేరుకోనున్నారు అమిత్ షా. అయితే.. ముందస్తు షెడ్యూల్ ప్రకారం శుక్రవారం రాత్రికి అమిత్ షా తెలంగాణకు రావాల్సి ఉంది. అయితే.. షెడ్యూల్లో మార్పు చోటు చేసుకోవడంతో నేడు మధ్యాహ్నం 12 గంటలకు బేగం పేట ఎయిర్‌పో ర్టుకు అమిత్ షా చేరుకుంటారు. అనంతరం.. 12.50కి గద్వాల చేరుకోనున్న కేంద్ర హోం మంత్రి.. 1.35 నిమిషాల వరకు గద్వాల సభలో పాల్గొననున్నారు. 1.45కు గద్వాల నుంచి నల్లగొండ బయలు దేరనున్న ..మిగతా 2లో

కేసీఆర్ దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి, ఆయనపై ఈడీ, సీబీఐ విచారణ ఎందుకు జరగట్లేదో ప్రజలు ఆలోచించాలి. తెలంగాణ ప్రజాధనం ఎవరి చేతుల్లోకి వెళ్తుందో చూస్తుంది... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలందరికీ సంపదను పంచుతాం.

- రాహుల్ గాంధీ

కాంగ్రెస్ ఏం చేసిందంటే..

తెలంగాణ ఇచ్చింది

దొరల తెలంగాణకు.. ప్రజల తెలంగాణకు మధ్య పోటీ

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేసీఆర్ కుటుంబానికి లబ్ధి

అధికారంలోకి వచ్చాక తిన్నదంతా కక్కించి పేదలకు పంచుతాం

ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ

జనసంద్రంగా మారిన మణుగూరు

అగ్రనేత రాకతో పినపాకలో కాంగ్రెస్‌లో నయా జోష్

మణుగూరు, నవంబర్ 17 (మనం న్యూస్) : కేసీఆర్ ప్రతి సభలో కాంగ్రెస్ ఏం చేసిందని అడుగుతు న్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని, నీవు రాజువై కూర్చుని పాలిస్తున్నామని ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజ కవర్గ మండల కేంద్రమైన ..మిగతా 2లో

మోసపోతే గోస పడుతాం

ఆలోచించి ఓటేయండి..

కాంగ్రెస్, బీజేపీలతో ఒరిగేది ఏమీ లేదు..

సర్వేలన్నీ బీఆర్ఎస్‌దే ఘన విజయమంటున్నాయి

మత రాజకీయాలను, మోసపూరిత వాగ్దానాలను తరిమికొట్టండి

అందరినీ సమానంగా ఆదరించే బిఆర్ఎస్‌ను మరోసారి గెలిపించండి

బీఆర్ఎస్ విజయ శంఖారావంలో కేసీఆర్

కరీంనగర్, నవంబర్ 17 (మనం బ్యూరో): ఎన్నికలు సమీపి స్తున్నాయి.. ప్రజలంతా ఆలోచించి ఓటేయాలి.. మోసపోయామంటే, గోసపడక తప్పదు.. కాంగ్రెస్, బిజెపిలతో రాష్ట్రానికి, దేశానికి ఒరిగే దేమీ లేదు.. బిజెపి మత రాజకీయాను, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను తరిమికొట్టాలి.. అందరినీ ..మిగతా 2లో

రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ఎక్కడా లేదు

గాల్లో వచ్చిన వాళ్లు గాల్లోనే పోతారు

పాలమూరు వలసలు ఆగలేదు

వ్యవసాయ భూములు పచ్చగా మారలేదు

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

హైదరాబాద్, నవంబర్ 17 (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్ర తిపక్ష పార్టీలు అధికార పార్టీపై విరుచుకుపడుతు న్నాయి. ఈ నేపథ్యంలో బండి సంజయ్ బీఆర్ఎస్‌ను ఉద్దేశిస్తూ విమర్శలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రె స్‌లో ఎవరు ముఖ్యమంత్రి కావాలో వారిలో వారికే స్పష్టమైన అవగాహన లేదని బండి సంజయ్ అ న్నారు. పాలమూరు వలసలు ఆగలేదని, వ్యవసా య భూములు పచ్చగా మారలేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ఎక్కడా లేదని, గాల్లో వ చ్చిన వాళ్లు గాల్లోనే పోతారని ..మిగతా 2లో

ఓట్ల కోసమే జూటా మాటలు

గెలిచేది లేదని అమలుకు సాధ్యం కాని హామీలు

పార్టీలు మారగానే మంచోడు చెడ్డోడవుతాడా?

అన్నం పెట్టినోడికి సున్నం పెడితే ప్రజలు ఊరుకోరు

ఇంట గెలిచి రచ్చ గెలవాలి : మంత్రి హరీష్‌రావు

గజ్వేల్/జగదేవ్‌పూర్, నవంబర్ 17 (మనం న్యూస్): గజ్వే ల్ అభివృద్ధి చెందిందంటే సీఎం కేసీఆర్‌తోనే అని, గతుకులమ యంగా ఉన్న గజ్వేల్‌ను బతుకుల గజ్వేల్‌గా చేశారని మంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం మర్కుక్‌లో రోడ్ షో, దివ్యాం గుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపి మాట్లాడే మాటలు జూటా మాటలు అన్నారు. ఎలాగూ గెలవలేమని అమలుకు సాధ్యంకాని హామీలనిచ్చి ప్రజ లను మభ్యపెడుతున్నారన్నారు. కొండపోచమ్మ రిజర్వాయర్ నెత్తి మీద గంగమ్మలాగ ఉందన్నారు. మార్కుక్ దిశ దశ మార్చింది కేసీఆరే అన్నారు. ఒకప్పుడు సర్కారు దవాఖానా అంటే భయపడే

వారని, నేడు కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ వైద్యం అందుతుందన్నారు. ఈసారి ఎన్నికల్లో గెలవగానే సన్నబీయ్యం, అసైన్డ్ ల్యాండ్‌లకు పట్టాలిచ్చి హక్కులు ఇవ్వబోతున్నామన్నారు. రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత భీమా, సౌభాగ్యలక్ష్మి కింద రూ.3 వేలు, రైతుబంధు కింద రూ.16 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ..మిగతా 2లో

దేశానికి దిక్సూచిగా తెలంగాణ

24 గంటల కరెంటు కావాలా కాంగ్రెస్ కావాలా : కేటీఆర్

మంచిర్యాల, నవంబర్ 17 (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రా న్ని దేశానికి దిక్సూచిగా మార్చిన ఘనత కేసీఆర్‌దని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో బీఆర్ఎస్ అభ్యర్థి నడిపల్లి దివాకర్ రావు, పెద్దపెల్లి పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేతతో కలిసి శ్రీని వాస టాకీస్ రోడ్డు నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించిన అనంతరం బెల్లంపల్లి చౌరస్తాలో ప్రసం గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం ప్రతి జిల్లా లో అద్భుతమైన సమీకృత కలెక్టరేట్‌లు ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ పాలన లో కరెంట్ కష్టాలు తీరాయని, కాంగ్రె స్‌కు ఓటేస్తే కరెంట్ కట్ చేస్తారని 24 గంటల కరెంటు కావాలా కాంగ్రెస్ కావాలా ..మిగతా 2లో



కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాధరణ

హుజూర్‌నగర్-కోదాడలో భారీ మెజార్టీతో గెలుస్తాం

ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

హుజూర్‌నగర్, నవంబర్ 17 (మనంన్యూస్) : రాష్ట్రంలో కాంగ్రెస్‌కు విశేష ప్రజాధరణ పె రుగుతుందని ఖచ్చితంగా 70పైగా సీట్లు సాధించి అధికారంలోకి వస్తామని ఎంపీ, హుజూర్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీ చామకూరి గురుపాధం, యూత్ నాయకులు చామకూరి మధు అనుచరులు 400మందికి పైగా బీఆర్ఎస్‌ను వీడి ..మిగతా 2లో

కాంగ్రెస్ మేనిఫెస్టోలో చిత్తశుద్ధి లేదు

ఎన్నికల్లో ఓట్లు పొందాలనేదే కాంగ్రెస్ ఉద్దేశం

తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదు

తెలంగాణ ప్రజలే మెడలు వంచి సాధించుకున్నారు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 17 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదని.. ప్ర జలే మెడలు వంచి ..మిగతా 2లో

మా తొలి లక్ష్యం.. మహాలక్ష్మి పథకం

(మొదటిపేజీ తరువాయి)

అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సర్వమతాలకు కాంగ్రెస్ మేనిఫెస్టో హామీ పత్రమని.. హిందువులకు భగవత్ గీత, ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్‌లకు బైబిల్ తమ మేనిఫెస్టో అని ఏఐసీసీ చీఫ్ వెల్లడించారు. దాదాపు 42 పేజీలతో కాంగ్రెస్ మేనిఫెస్టోను రిలీజ్ చేసింది. అలాగే జాబ్ క్యాలెండర్‌ను కూడా హస్తం పార్టీ విడుదల చేసింది. గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ డేట్‌ను కూడా ప్రకటించింది. ఫిబ్రవరి 1, 2024లో ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కేసీఆర్ సర్కార్ అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. కొద్ది రోజులుగా కేసీఆర్‌కు భయం పట్టుకుందని.. ఆయన గొంతులో ఆందోళన కనిపిస్తున్నదని ఆయన తెలిపారు. మోదీ, కేసీఆర్ కలిసి ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని.. జనాలు ఇప్పటికే డిసైడ్ అయిపోయారని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ ఫార్మ్ హౌస్‌లోనే ఉండే కేసీఆర్ ఇక.. అక్కడే ఉండిపోతారని.. జనాలు బై బై కేసీఆర్.. టాటా కేసీఆర్ అంటారని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగుల బలిదానాలు చూసి సోనియా తెలంగాణ ఇచ్చారని తెలిపారు. జనాలు బాగు పడతారని తెలంగాణ ఇస్తే.. జనాలను దోచుకునే వాళ్లు రాజ్యమేలుతున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టులు, పథకాలు, ప్రతి దాంట్లోనూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలను ఇచ్చినట్టే.. ఇక్కడా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. కర్ణాటకలో చెప్పిన ప్రతి హామీనీ తాము నెరవేరుస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను బరాబర్ అమలు చేసి తీరుతామని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేబినెట్ ఏర్పాటైన తొలి రోజే వాటిపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. 'మా తొలి లక్ష్యం.. మహాలక్ష్మి పథకం.. ప్రతి నెలా రూ.2500, రూ.500కే గ్యాస్, బస్సుల్లో ఫ్రీ జర్నీ' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టో ఇదే..

నిరుద్యోగ నిర్మూలన
ఉద్యోగం కల్పించే వరకు రూ.4 వేల నిరుద్యోగ భృతి
మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
మొదటి ఏడాదిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ
18 సంవత్సరాల పైబడి చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లు
ఎస్సీ రిజర్వేషన్ల పెంపు
ఏబీసీడీ వర్గీకరణ
బెల్ట్ షాపులు రద్దు
తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఎంటి స్థలం, గౌరవ భృతి
వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్.
3 లక్షల వడ్డీ లేని పంట రుణం.
కోతుల నివారణకు ప్రతీ జిల్లాలో స్టెరిలైజ్ కేంద్రం.
కాళేశ్వరం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ.
చెరువుల నిర్వాహణ, మరమ్మతుల బాధ్యత నీటి సంఘాలకు అప్పగింత.
తొలి క్యాబినెట్‌లో మెగా డీఏస్సీ
రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు రూ.1000 కోట్ల బడ్జెట్.
విద్యార్థులకు ఫ్రీ ఇంటర్ నెట్.
విద్యా రంగానికి బడ్జెట్‌లో 6 నుంచి 15 శాతం వరకు పెంపు.
ఖమ్మం, ఆదిలాబాద్‌లలో నూతన విశ్వవిద్యాలయాలు.
వైద్య రంగం బడ్జెట్ రెట్టింపు.
ధరణి స్థానంలో భూమాత పోర్టల్.
రేషన్ ద్వారా సన్న బియ్యం , రేషన్ డీలర్‌లకు రూ.5 వేల గౌరవ భృతి.
కొత్త రేషన్ కార్డులు.
200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు.
ఆర్టీసీని ప్రభుత్వంలో వీలీన ప్రక్రియ పూర్తి చేస్తాం.
ప్రతీ ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం.
కళ్యాణమస్తు కింద లక్ష రూపాయలతో పాటు 10 గ్రాముల బంగారం.
మహిళా సంఘాలకు పావులా వడ్డీ రుణాలు.
జూనియర్ న్యాయవాదులకు మొదటి 5 సంవత్సరాలు నెలకు రూ.5 వేల గౌరవ భృతి.
100 కోట్లతో జర్నలిస్ట్‌ల సంక్షేమ నిధి.
హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాల్లో జర్నలిస్టుల ఇళ్ళ సమస్యకు పరిష్కారం.
ఎన్నారైల సంక్షేమ బోర్డ్.
దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్.
దేవాలయాలకు దూప దీప నైవేద్యం కింద నెలకు రూ.12 వేలు

డీప్ ఫేక్‌లను సృష్టిస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఉపయోగించి ప్రమాదకరమైన కంటెంట్‌ను వ్యాప్తి చేస్తే కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భారతదేశాన్ని 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం)గా మార్చాలనే తన సంకల్పాన్ని మోదీ.. ఈ సందర్భంగా ప్రస్తావించారు. వోకల్ ఫర్ లోకల్‌కు ప్రజల మద్దతు లభించిందని తెలిపారు. కొవిడ్ సమయంలో భారత్ సాధించిన విజయాలు.. దేశ అభివృద్ధి ఇప్పట్లో ఆగదనే విశ్వాసాన్ని ప్రజల్లో కలిగించాయని చెప్పారు. సోషల్ మీడియా సంస్థలతో సమావేశం మరోవైపు.. డీప్‌ఫేక్ సమస్య ను పరిష్కరించాలని సామాజిక మాధ్యమాలకు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ అంశంపై కేంద్రం నిర్వహించనున్న సమావేశానికి హాజరుకావాలని కోరింది. ఈ మేరకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, యూట్యూబ్‌కు సందేశం పంపిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. డీప్‌ఫేక్ వంటి కంటెంట్ ఎక్కువగా వ్యాప్తి చెందడానికి సోషల్ మీడియాలు ప్రధాన కారణమని భావిస్తున్న నేపథ్యంలో.. ఆ కంపెనీలతో చర్చించడం మంచిదని పేర్కొన్నాయి. సోషల్ మీడియా సంస్థలు ఈ అంశంపై తమ అభిప్రాయాలు ఇప్పటికే వెల్లడించాయని, ఈ నేపథ్యంలోనే సమావేశం నిర్వహించి చర్చించేందుకు కేంద్రం సిద్ధమైందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు సహా వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. డీప్‌ఫేక్ సమస్యపై కేంద్రం ఆందోళన చెందుతోందని వివరించాయి. కేంద్ర ఐటీ శాఖ, సంబంధిత మంత్రిత్వ శాఖలు దీనిపై పూర్తిగా అధ్యయనం చేస్తున్నాయని వివరించాయి. ఇటీవల నటి రష్మిక డీప్‌ఫేక్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం తీవ్ర కలకలం సృష్టించింది. అనేక మంది సెలబ్రిటీలు ఈ వీడియోను తప్పుబడుతూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేశారు. దీంతో డీప్‌ఫేక్‌పై ఆందోళన మిన్నంటింది. సమస్యను పరిష్కరించాలనే డిమాండ్లు పెరిగిపోయాయి.

మోసపోతే గోస పడుతాం

(మొదటిపేజీ తరువాయి)

సమానంగా ఆదరించే బిఆర్‌ఎస్‌కు మరోసారి వెన్నుదన్నుగా నిలవండి.. అంటూ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట, కరీంనగర్, చొప్పదండిలో బిఆర్ఎస్ విజయ శంఖారావ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేలన్నీ బిఆర్ఎస్‌దే ఘన విజయమని తేల్చిచెపుతున్నాయన్నారు. మతం పేరిట రాజకీయాలు చేసే వారిని, మోసం చేసే వాగ్దానాలతో ముందుకు వస్తోన్న నాయకులను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని బిజెపి, కాంగ్రెస్ పార్టీలనుద్దేశించి వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయినా ఇంకా ప్రజాస్వామ్య ప్రక్రియలో పరిణతి రాలేదన్నారు. ఎన్నికలు వచ్చాయంటేనే అబద్ధాలు, ఆరోపణలు, అసత్య ప్రచారాలు కొనసాగుతాయని, ప్రజలు ఆలోచించి సమర్ధుడైన నాయకునికే మద్దతునివ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఇంటికి వెళ్లాక చర్చ చేయాలని, రాయేదో, రత్నమేదో గ్రహించాలని సూచించారు. పోటీ చేస్తోన్న వ్యక్తుల గుణగణాలను బేరీజు వేసుకోవాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించే వారినే గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం పుట్టిందే బిఆర్ఎస్ పార్టీ అని, బిజెపి, కాంగ్రెస్‌ల పరిస్థితి ఏంటో మీరే ఆలోచించాలని ప్రజలకు సూచించారు. ఉద్యమ ఉధృతి ఎలా సాగిందో..? తదనంతరం తెలంగాణ అభివృద్ధి ఎలా జరిగిందో..? ప్రజలు ఒక్కసారి మననం చేసుకోవాలన్నారు. అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం తపించే బిఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించి, అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగేలా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అన్నీ తామే చేశామని చెప్పుకుంటున్న బిజెపి నాయకులు రాష్టానికి ఒక్క మెడికల్ కాలేజీ, ఒక్క నవోదయ పాఠశాల కూడా ఎందుకు తీసుకురాలేదో నిలదీయాలన్నారు. కేంద్రం సహకరించకున్నా తామే జిల్లాకో మెడికల్ కళాశాలను స్థాపించామని గుర్తు చేశారు. కరీంనగర్ నుంచి బరిలో దిగిన మంత్రి గంగుల కమలాకర్, హుజురాబాద్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌లకు ఘన విజయాన్ని అందించి అసెంబ్లీకి పంపించే బాధ్యతను మీరే తీసుకోవాలని కెసిఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

నేడు తెలంగాణకు అమిత్ షా

(మొదటిపేజీ తరువాయి)

అమిత్ షా.. 2.45కు నల్లగొండ చేరుకుంటారు. 3.35 వరకు నల్లగొండ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొననున్నారు. 3.40కి నల్లగొండ నుంచి బయలుదేరి 4.20 వరకు వరంగల్‌కు అమిత్ షా చేరుకుంటారు. 4.25 నుంచి 5.05 నిమిషాల వరకు వరంగల్ సభలో కేంద్ర హోం మంత్రి పాల్గొంటారు. 6 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకి అమిత్ షా చేరుకుంటారు. 6.10 గంటలకు హోటల్ కత్రీయలో మేనిఫెస్టోను అమిత్ షా విడుదల చేయనున్నారు. 6.45 నుంచి 7.45వరకు క్లాసిక్ గార్డెన్‌లో ఎమ్మార్పీఎస్ సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొననున్నారు. సాయంత్రం 7.55కి బేగం పేట ఎయిర్‌పోర్ట్ నుంచి అహ్మదాబాద్‌కు అమిత్ షా బయలుదేరనున్నారు.

కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాధరణ

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీలో చేరినవారందరికి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలను విబేదించి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరినవారందరికి తగిన ప్రాధాన్యత ఇస్తానని తెలంగాణలో 100శాతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలకిచ్చిన హమీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. బూత్‌ల వారిగా బీఆర్ఎస్ అవినీతి అక్రమాలను ప్రజలోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుపై ఓటు వేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, కోతి సంపత్ రెడ్డి, తేజవత్ రవినాయక్, గల్లా వెంకటేశ్వర్లు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఏం చేసిందంటే.. తెలంగాణ ఇచ్చింది

(మొదటిపేజీ తరువాయి)

మణుగూరులోని అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో రాహుల్ గాంధీ ప్రసంగించారు. తొలుత ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాహుల్‌కు అగ్ర నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పోరిక బలరాం నాయక్ తదితరులు ఘన స్వాగతం పలికారు. తదుపరి కాన్వాయ్ ద్వారా మణుగూరు ప్రధాన కూడలి అంబేద్కర్ సెంటర్ నందు కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇప్పటికీ ప్రధానంగా ఒక ప్రశ్నని ప్రజల్ని అడుగుతున్నారని, ఇప్పటి వరకు కాంగ్రెస్ ఏం చేసిందని అంటే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని, దానికి నువ్వు రాజువై కూర్చున్నావని గుర్తు చేశారు. తెలంగాణలో కుటుంబ పాలన జరుగుతుందని అందువల్లే ప్రజలు ఒకరి చేత బాధింపబడుతున్నారని, అందుకే ఆ రాచరికపు పాలనను అంతమొందించాలని చూస్తున్నారన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే ప్రజలు బాగుపడతారని అనుకుంటే కేసీఆర్ కుటుంబం బాగుపడిందన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టును తాను దగ్గర నుండి పరిశీలించానని, ఈ ప్రాజెక్టు వలన కేసీఆర్ కుటుంబం బాగుపడిందే తప్ప ప్రజలకు ఏమాత్రమూ ఉపయోగం జరగలేదన్నారు. కేసీఆర్ కుటుంబం ప్రజల సంపదను ఏ విధంగా అయితే దోచుకుందో సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక ఆ సొమ్మును రాబట్టి తిరిగి ప్రజల ఖాతాలలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ తుఫాను నడుస్తుందని, ఈ తుఫాన్‌లో బీఆర్ఎస్ నాయకులు కొట్టక పోతారని, ప్రజలు వారి ఓటు ద్వారా బుద్ధి చెప్తారని అన్నారు. ప్రస్తుతం బిజెపి, ఎంఐఎం, బిఆర్ఎస్ అన్నదమ్ముల పాత్ర పోషిస్తున్నాయని విమర్శించారు. తమ మొదటి లక్ష్యం ప్రజల ఆశీర్వాదంతో తొలుత తెలంగాణలో, తర్వాత కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడమేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. కర్ణాటకలోనూ వెంటనే గ్యారంటీలను అమలు చేశామని ఆయన గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేలా కాంగ్రెస్ పాలన సాగుతుందని తెలిపారు. తెలంగాణతో మా కుటుంబానికి రాజకీయ సంబంధం కాదు.. అనుబంధం ఉందని పేర్కొన్నారు. దొరల తెలంగాణ-ప్రజల తెలంగాణకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ 2014లో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, ప్రజల స్వప్నాన్ని సోనియాగాంధీ సాకారం చేసిందన్నారు. తెలంగాణ ప్రజలు రాజ్యాధికారం చేపట్టాలని ఆశించారని, అధికారం ఒక కుటుంబానికే పరిమితమైందని మండిపడ్డారు. కెసిఆర్ దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి అని, ఆయనపై ఈడీ, సిబిఐ విచారణ ఎందుకు జరగట్లేదో ప్రజలు ఆలోచించాలని చెప్పారు. తెలంగాణ ప్రజాధనం ఎవరి చేతుల్లోకి వెళ్తుందో చూస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలందరికీ సంపదను పంచుతామని రాహుల్ తెలిపారు. పినపాక ఎంఎల్‌ఏ రేగా కాంతారావు కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేసి అభివృద్ధి పేరుతో అధికార పార్టీలోకి చేరాడని విమర్శించారు. పినపాకలో అరాచక పాలను అంతమొందించి, సిపిఐ, టిజెఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లును గెలిపించాలని రాహుల్ కోరారు. 24 గంటల ఉచిత విద్యుత్ వస్తోందా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇంట్లో మాత్రమే విద్యుత్ ఉందేమో?, ఆయన ఇంట్లో నుంచి బయటకు రారు గనుక కేసీఆర్కు తెలియదని, ఆయన మాదిరి ఉత్తుత్తి మాటలు చెప్పం.. ఆరు గ్యారంటీ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. అలాగే అధికారంలోకి రాగానే కులగణన చేస్తామన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌ని ఆదరించాలని, పినపాకలో పాయం వెంకటేశ్వర్లుని గెలిపించాలని కోరారు. ఈ సభలో పిసిసి ప్రచార కమిటీ కో- కన్వీనర్, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పోదెం వీరయ్య, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, పినపాక నియోజకవర్గ కో కన్వీనర్ చందా సంతోష్, పోలెబోయిన శ్రీవాణి, బట్ట విజయ గాంధీ పాటు భారీగా కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే జూటా మాటలు

(మొదటిపేజీ తరువాయి)

వారంతట వారే మూడు గంటల కరెంటు ఇస్తామని చెప్తున్నారని, 10 హెచ్‌పి మోటార్ ఎవరు కొనివ్వాలన్నారు. కాంగ్రెస్‌ది 42 పేజీల మేనిఫెస్టో కాదని, 420 మేనిఫెస్టో అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు చూస్తున్నామని, రైతులు ఇక్కడకు వచ్చి బాధపడుతున్నారన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోను కాంగ్రెస్ కాపీ కొట్టిందని, ఈటల రాజేందర్ బిఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కేసీఆర్ మంచోడని, పార్టీ మారగానే చెడ్డోడయ్యాడా అన్నారు. గజ్వేల్ అభివృద్ధి చెందినట్లే హుజురాబాద్ అభివృద్ధి చేశావా అన్నారు. అన్నం పెట్టినోడికే సున్నం పెట్టే నాయకులున్నన్ని రోజులు ప్రజలు చూస్తున్నారన్నారు. బూతులు మాట్లాడే వారికి పోలింగ్ బూత్‌లలోనే బుద్ధి చెప్పాలన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. తెలంగాణ రాక ముందు ప్రజల జీవన శైలి, నేటి జీవనశైలి పరిశీలించాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందిందని, నేడు కాంగ్రెస్, బీజేపీ నాయకులు వస్తే రియల్ ఎస్టేట్ ఉండదన్నారు. ఎవరెన్ని చెప్పినా ఇక్కడి నాయకుడే రాష్ట్రాన్ని ఏలే సీఎం అయ్యాడని, అది మీరిచ్చిన ఘనత అన్నారు. తెలంగాణ అంటేనే గజ్వేల్ అంటారని, అది గజ్వేల్ ప్రజలు గమనించాలన్నారు. మీ చేతిలో ఉన్న వజ్రాయుధం ఓటును ఈనెల 30వ తేదీన బిఆర్ఎస్‌కు వేసి మరోసారి భవిష్యత్తును నిర్ణయించుకోవాలన్నారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా గమనించాలని, మోసపోవద్దని ఆయన హితవు పలికారు.

దేశానికి దిక్సూచిగా తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించుకోవాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రైతుబంధు రైతు బీమా తీసుకొచ్చిన బిఆర్ఎస్ పాలనలో రైతులు ధీమాగా ఉన్నారని గుర్తు చేశారు. మంచిర్యాలలో ఐటీ హబ్ కావాలా, కాంగ్రెస్ సోల్ల పేకాట క్లబ్బులు కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని సూచించారు. కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి రాష్టానికి బంగారు బాటలు వేస్తున్నారని నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి దివాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మంచిర్యాలలో ఐటీ హబ్ కావాలంటే దివాకర్ అన్న గెలవాలని మంచిరాల గోదావరి ముంపు ప్రాంతానికి కరకట్ట కట్టిస్తామని హామీ ఇచ్చారు మంచిర్యాలలో కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ రోడ్ షోలో జిల్లా పార్టీ ఇంచార్జి ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన విజయశాంతి



హైదరాబాద్, నవంబర్ 17 (మనం న్యూస్): రోజురోజుకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. అభ్యర్థుల ప్రకటన రావడంతో నేతల్లో అసంతృప్తులు, పార్టీల మార్పులతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల ఆమె బీజేపీకి పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దాంతో ఆమె తిరిగి తన సొంతగూటికే చేరుతారనే ఊహాగానాలు వచ్చాయి. అవే నిజం చేస్తూ శుక్రవారం విజయశాంతి హస్తం పార్టీలో చేరారు. హైదరాబాద్లోని నాంపల్లిలో ఉన్న గాంధీభవన్లో మల్లికార్జున ఖర్గే.. ఆమెకు కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు విజయశాంతి ట్వీట్ చేశారు. 'ఎంతో ఆదరణతో, సమున్నతమైన గౌరవంతో స్వాగతించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు..' అంటూ తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ఎక్కడా లేదు

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బొక్కలోనిపల్లి కూడలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో ఎవరిని గెలిపించినా.. వాళ్లు బీఆర్ఎస్‌లోనే చేరతారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి ఎవరు కావాలన్న అంశంపై గొడవ మొదలైందని, ఒకరికిస్తే ఇంకొకరు పార్టీని వదిలివెళ్లే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. పొరపాటున బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు అధికారంలోకి వస్తే మధ్యంతర ఎన్నికలు తథ్యమని జోస్యం చెప్పారు. ఏడాదిలో వంద గదుల ఇళ్లు నిర్మించుకున్న కేసీఆర్ పేదలకు మాత్రం ఇళ్లు ఇవ్వలేదని, కుటుంబసభ్యులకు ఉద్యోగాలు ఇచ్చిన కేసీఆర్ నిరుద్యోగులకు మాత్రం మొండి చేయి చూపారన్నారు. పాలమూరులో వలసలు ఆగలేదని.. పచ్చగా మారలేదన్నారు. పక్క రాష్ట్రం నీళ్లు తీసుకెళ్తుంటే కమీషన్లు తీసుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ఉన్నారని బండి సంజయ్ విమర్శించారు. మహబూబ్‌నగర్ లో బీఆర్ఎస్‌ను గెలిపించి శ్రీనివాస్‌గౌడ్‌ను ఎమ్మెల్యే చేస్తే ఏం చేశారని ప్రశ్నించారు. ఇళ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు సహా సంక్షేమ పథకాలు ఎందుకు రాలేదని శ్రీనివాస్ గౌడ్‌ను ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రం నుంచి మోదీ నిధులిస్తే రోడ్లు, పల్లెలు, పట్టణాలు బాగు చేసుకుని, కేసీఆర్ ఫొటో పెడుతున్నారని దుయ్యబట్టారు. మహబూబ్‌నగర్‌కు మోదీ ఇచ్చిన నిధులెన్నో.. కేసీఆర్ ఇచ్చిన నిధులెన్నో.. లెక్క చెప్పమని మంత్రిని ప్రజలు నిలదీయాలన్నారు. ఎక్కడ కేసీఆర్ మీటింగ్ పెట్టినా ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోందని.. డబ్బులు ఇచ్చినా ముఖ్యమంత్రి సభకు ఎవరూ రావడం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నో కేసులు తనపై అధికార పార్టీ పెట్టిందని.. ప్రజల సమస్యలపై పోరాడి ఎన్నోసార్లు జైలుకు వెళ్లానని.. మైనార్టీ మహిళల కోసమే త్రిపుల్ తలాక్ రద్దు చేశారని తెలిపారు. పాలమూరులో కాషాయ జెండా తప్పక ఎగురుతుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు డబ్బులనే నమ్ముకున్నారని, ఓటుకు రూ.10వేలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. ఎంత డబ్బిచ్చినా తీసుకుని ఓటు మాత్రం బీజేపీ కి వేయాలని సంజయ్ కోరారు. ఇళ్లు, ఉద్యోగాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు రావాలన్నా, పాలమూరు పచ్చగా మారాలన్నా బీజేపీకి ఓటేయాలని సంజయ్ కోరారు. తెలంగాణలో మోదీ రాజ్యం వస్తోందని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్ల అధికారమిచ్చినా ఏం చేయని వాళ్లకు ఓటేస్తే ప్రజల బతుకులు ఎలా బాగుపడుతాయని ప్రశ్నించారు. మార్పు కావాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో చిత్తశుద్ది లేదు

(మొదటిపేజీ తరువాయి)

సాధించుకున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ అగ్ర నేత, కేంద్ర రెమంత్రి అమిత్ షా శనివారం రానున్న సందర్భంలో.. అమిత్ షా పాల్గొననున్న కార్యక్రమాలు, మేనిఫెస్టో విడుదలపై వివరణ ఇచ్చారు. రాష్టానికి బీజేపీ అగ్రనేతలు వరుసగా రానుండడంతో శనివారం నుంచి ఆ పార్టీ ప్రచారం హోరెత్తనుంది. తదుపరి కార్యాచరణపై బీజేపీ మీడియా సెంటర్‌లో పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పాల్గొని.. ఈ క్రమంలోనే కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇవ్వలేదని.. ప్రజలే మెడలు వంచి సాధించుకున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలను దష్టిలో పెట్టుకొని విస్తతంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. ప్రచారంలో భాగంగా దేశ ప్రధానిమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, యోగి అదిత్య నాథ్, హిమంత విశ్వ శర్మ సభల్లో పాల్గొంటారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ కుటుంబ, అవినీతి పాలనను ప్రజలకు తెలియజేస్తామని వివరించారు. ఎన్నికల మేనిఫెస్టో క్షేత్ర స్థాయిలోకి వెళ్లేలా కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్ని హామీలు ఇచ్చినా.. 75 ఏళ్లలో ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఓట్లు పొందాలనే తప్ప.. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దోపిడీ చేసి.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాయన్నారు. తెలంగాణను ఆలస్యంగా ఇవ్వడం వల్లే ఆత్మ బలిదానాలు చేసుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం చెబుతున్నారు. తెలంగాణ ఇస్తానని వెనకడుగు వేయడంతోనే.. పన్నెండు వందల మందిని పొట్టన పెట్టుకున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని హామీలు ఇచ్చినా సరే.. దేశంలో డబ్బై అయిదేళ్ల అధికారంలో ఉన్నప్పుడే హామీలు నెరవేర్చిన దాఖలాలు లేవు. మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం. కాబట్టి ఆ పార్టీ ఇచ్చినటువంటి ఎన్నికల ప్రణాళికపై, గ్యారెంటీలపైన ఎక్కువగా చర్చించాల్సిన అవసరం లేదు. ఎక్కువగా అంచనాలు వేయాల్సిన పని లేదు. ఏదో రకంగా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు పొందాలనే దుర్మార్గపు ఆలోచన తప్ప.. ఎన్నికల ప్రణాళికలో ఏ రకమైన చిత్తశుద్ధి లేదని అన్నారు. ధరణి పేరుతో ఈ రాష్ట్రంలో పెద్ద కుంభకోణం జరిగిందని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. గ్రామంలోని రెవెన్యూ రికార్డులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని.. అనేక భూములను అన్యాక్రాంతం చేసిందని విమర్శించారు.

తనయుడి కోసం తండ్రి..తండ్రి కోసం తనయుడు

- సతీష్ కుమార్ విజయం కోసం తండ్రి కెప్టెన్, తనయుడు ఇంద్రనీల్ ప్రచారం

చిగురుమామిడి, నవంబర్ 17, (మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ విజయం కోసం తండ్రి, కుమారులు పోటీపడి ప్రచారం చేస్తున్నారు. వీరి ప్రచారం చూపరులను కట్టిపడేస్తోంది. మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీ కాంత రావు తనయుడు వొడితల సతీష్ కుమార్ మూడోసారి హుస్నాబాద్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. సతీష్ కుమార్ గత నెల రోజులుగా గ్రామాల్లో ప్రచారం ప్రారంభించారు. గ్రామాల్లో సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తూ ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఇప్పటికే మెజారిటీ గ్రామాల్లో ప్రచారం పూర్తి చేసారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రచారం చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. సతీష్ కుమార్ ప్రచారానికి పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. జనం జేజేలు కొడుతున్నారు. మనవడితో పాటి పడుతూ తాత ప్రచారం ఒకవైపు బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ ప్రచారంలో దూసుకుపోతుండగా మరోవైపు అయన తండ్రి గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ. కార్యకర్తలకు, వివిధ సామజిక వర్గాల పెద్ద మనుషుల సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేయాలని, మళ్ళీ సిఎం కాగా కేసీఆర్ అధికారంలోకి రావాలని, హుస్నాబాద్‌లో తన కుమారుడు సతీష్ కుమార్ ను గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. గ్రామాలకు ప్రచారం నిమిత్తం వెళ్తున్న కెప్టెన్ కు ఆ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. చాలా రోజుల తర్వాత కెప్టెన్ తమ గ్రామానికి వచ్చారని చెప్పు నాటి ఉద్యమ కాలం నాటి రోజులు గుర్తు చేస్తూ. భావోద్వేగానికి గురవుతున్నారు. సిఎం కేసీఆర్ వెంట నడిచి ఉద్యమంలో కీలక భూమిక పోషించారని, తమ గ్రామానికి కెప్టెన్ రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సతీష్ కుమార్ తనయుడు, కెప్టెన్ మనుమడు ఇంద్రనీల్ యువత, విద్యార్థులను ఆకర్షిస్తూ. ప్రచారంలో దూసుకుపోతున్నారు. తన తండ్రి సతీష్ కుమార్ గెలుపు కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. యువత, విద్యార్థుల్లో ఉత్సాహం నింపుతున్నారు. ఇప్పటికే ఇంద్రనీల్ మెజారిటీ గ్రామాల్లో బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. బూత్ కమిటీలకు దిశానిర్దేశం చేస్తున్నారు. మరోవైపు తాజాగా డోర్ టూ డోర్ ప్రచారం కూడా ప్రారంభించారు. డోర్ టూ డోర్ ప్రచారంలో తన తండ్రి చేసిన అభివృద్ధి వివరిస్తూ. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి వివరిస్తూ. ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తాత కెప్టెన్ తో పోటీ పడుతూ మనవడు. మనవడితో. పోటీ పడుతూ. తాత సతీష్ కుమార్ విజయం కోసం పనిచేయడం ప్రజల్లో ఆసక్తి కలిగించడమే కాక. పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతోంది. మరోవైపు సతీష్ కుమార్ కుమార్తె డా. పూజిత. తన తండ్రి నామినేషన్ రోజు కోలాటం, బతుకమ్మ ఆడుతూ. ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సతీష్ కుమార్ విజయం కోసం ఒకవైపు తనయుడు, మరోవైపు తండ్రి ప్రచారం అదనపు బలంగా మారుతోంది.

రామగుండం నాకు దేవాలయం...ప్రజలే నాకు దేవుళ్ళు

- రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ

గోదావరిఖని, నవంబర్ 17, (మనం న్యూస్): రామగుండం నాకు దేవాలయం లాంటిదని,ఇక్కడి ప్రజలు నాకు దేవుళ్ళ లాంటివారని రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం 47,50 వ డివిజన్‌లలోని లక్ష్మీనగర్, అడ్డగుంటపల్లి, గణేష్ నగర్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో లక్ష్మినగర్ నగర్ ఇలా ఉండేదో నేను ఎమ్మెల్యేగా గెలిచాక రోడ్లను విస్తరించి అండర్ డ్రైనేజీలను ఏర్పాటు చేశానని, దానితో మీ వ్యాపారాలు సాఫీగా కొనసాగుతున్నాయని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు స్థానికంగా మెడికల్ కాలేజ్ కోసం ప్రయత్నాలు చేసి, మంజూరు చేయించానని, కానీ కొంతమంది మేము సాధించామని అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. మళ్లీ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గోదావరి నీళ్లను శుద్ధిచేసి,స్వచ్ఛమైన మంచి నీరు 24 గంటలు సరఫరా చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థికి ప్రజల మీద ఎలాంటి ప్రేమ లేదని, ఏ పని చేసిన కమిషన్లు తీసుకొని డబ్బు సంపాదించడం లక్ష్యమని అన్నారు. ప్రజలు ఓటు వేసే ముందు ఆలోచించి ఓటు వేయాలని, ఎవరు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారో చూసి వారిని గెలిపించుకోవాలని సూచించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కల్పించి, వారు ఆర్థికంగా ఎదిగే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. అందరూ వజ్రం గుర్తుపైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్ కుమార్, సోమారపు లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ, కోదాటి ప్రవీణ్, వడ్లూరి రవి, రవి నాయక్, కిషన్ రావు, నాయకులు వీరన్న, పత్తి సంజీవ్, సుభాష్, నారాయణ రెడ్డి, భిక్షపతి దీటివెంకటస్వామి,కిషన్ రావు పాల్గొన్నారు.

రిటర్నింగ్ అధికారుల ద్వారా అవగాహన

కరీంనగర్‌బ్యూరో, నవంబర్ 17, (మనంన్యూస్): ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల ద్వారా అవగాహనను కల్పించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో కరీంనగర్, హుజూరాబాద్ నియోజక వర్గాల కొరకు అదనపు బ్యాలెట్ యూనిట్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ అక్టోబర్ 20న నిర్వహించిన మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను ద్వారా 2674 బ్యాలెట్ యూనిట్లు, 2089 కంట్రోల్ యూనిట్లు, 2054 వివిపాట్ లను కరీంనగర్ 390, చొప్పదండి 327, మానకొండూర్ 316, హుజురాబాద్ 305 పోలింగ్ కేంద్రాల కొరకు 125% బియూ, 125% సియు, 140% వివిపాట్‌ల చొప్పున పంపిణి చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. నవంబర్ 15న జరిగిన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం కరీంనగర్ నియోజకవర్గంలో 27 మంది అభ్యర్థులు, హుజురాబాద్ నియోజకవర్గంలో 22 మంది, మానకొండూర్ నియోజక వర్గంలో 10 మంది, చొప్పదండి నియోజకవర్గంలో 14 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నారని. ఒక్క బ్యాలెట్ యూనిట్ ద్వారా 16 మంది అభ్యర్థులు మాత్రమే ఓటు వేసే అవకాశం ఉందని, కరీంనగర్, హుజురాబాద్‌లలో అభ్యర్థులు అదనంగా ఉండడంతో అందుకు అనుగుణంగా జిల్లాలో నిలువ ఉంచిన 1003 బ్యాలెట్ యూనిట్‌లకు ర్యాండమైజేషన్‌ను నిర్వహించి కరీంనగర్‌కు 488, హుజురాబాద్‌కు 382 బ్యాలెట్ యూనిట్‌లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ర్యాండమైజేషన్ అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవియం గోడౌన్‌లో ర్యాండమైజేషన్ క్రమ సంఖ్య ఆధారంగా వేరు చేసి నియోజక వర్గాల పంపిణి కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్, హుజురాబాద్ నియోజకవర్గాలలోని ప్రతి పోలింగ్ కేంద్రానికి రెండు బ్యాలెట్ యూనిట్లను ఏర్పాటు చేయవలసి ఉన్నందున, రిటర్నింగ్ అధికారుల ద్వారా అవగాహనను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిధి నాంపెల్లి శ్రీనివాస్, సిపీఐ (యం) మిల్కూరి వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎస్.కె. సిరాజ్ హుస్సేన్, బిఎస్పి పార్టీ ప్రతినిధి గాలి అనిల్ కుమార్, టీడీపీ పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదు శాతం పెరిగేలా కృషి

- రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ

జ్యోతి నగర్, నవంబర్ 17, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పకడ్బంది ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ అన్నారు. ఈడిసి ఎన్టిపిసి ఆడిటోరియం హాల్‌లో రిటర్నింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు, ఏ.ఆర్.ఓ.లు కలిసి సంబంధిత అధికారులతో ఎన్నికల నిర్వహణపై సెక్టర్ అధికారులకు, బి.ఎల్.ఓ. సూపర్వైజర్లకు, బి.ఎల్.ఓ.లకు శుక్రవారం సమావేశం నిర్వహించారు. రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ మాట్లాడుతూ, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 263 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,ప్రతి పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, నీటి సౌకర్యం, టాయిలెట్స్, విద్యుత్తు, పరిసరాలు, శుభ్రత, మెడికల్ క్యాంపు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, తదితర అంశాలు ఏర్పాటు సెక్టార్ అధికారుల బాధ్యత ఆని పేర్కొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సలహాలు, ఆదేశాలమేరకు, పోలింగ్ ప్రక్రియకి ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, జిపిఎస్ కెమెరాలు, సిసి కెమెరాలు 24 గంటలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సెక్టర్ అధికారులకు సూచించారు. రామగుండం నియోజకవర్గంలో గత ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదు అయిందని, ఈసారి పోలింగ్ శాతం పెరిగేల ప్రతి ఒక్కరు ప్రధాన పాత్ర పోషించాలని తెలియజేశారు. పోలింగ్ శాతానికి సంబంధించి ఓటర్ స్లిప్పులను ప్రత్యేకంగా ఇంటింటికి వెళ్లి అందించాలని బిఎల్ఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జే. అరుణ శ్రీ, ఏ.ఆర్.ఓ.లు కుమారస్వామి, జ్యోతి, మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. నాగేశ్వర్, ఎం.ఈ.ఓ., ఎం.పీ.డీ.వో.లు, ఎన్నికలు డిప్యూటీ తాసిల్దార్ విజయ్, పి.డి. అర్బన్ మెప్మా-మీడియా నోడల్ అధికారి రజిని, స్వీప్ నోడల్ అధికారి స్వరూప రాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తే అంత బినామీలదే రాజ్యం

- మోసపూరిత మాటలతో మోసం చేసే నాయకులను నమ్మకండి
- రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి

గోదావరిఖని, నవంబర్ 17, (మనం న్యూస్) రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వస్తే ఆ పార్టీకి సంబంధించి ఒకరికి బదులుగా ఆరుగురు ఎమ్మెల్యేలు అవుతారని రామగుండం నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి కందుల సంధ్యారాణి విమర్శించారు. శుక్రవారం గోదావరిఖనిలోని కళ్యాణ్ నగర్, పాత మున్సిపల్ ఆఫీస్ ఏరియాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, డివిజన్ ప్రజలు, మహిళలు సంధ్యారాణికి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ బిజెపికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమే కోరారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం నుండి సానుభూతితో ఒక్కసారి అవకాశం కల్పించినందుకే స్థానిక నాయకులు కొంత మంది తన అనుచరులతో కలిసి రామగుండం ఎరువుల కర్మగారంలో ఉద్యోగాల కుంభకోణానికి పాల్పడ్డారని విమర్శించారు. దీంతో కొంతమంది యువకులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని, ఇలాంటి నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇదిలా ఉంటే మరో వైపు కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంత మంది నాయకులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం,తమ పార్టీకి చెందిన పెద్ద నాయకులు కింది స్థాయి కార్యకర్తలపై దాడి చేసి కొట్టి అవమానపరచడం వంటి ఘటనలు చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. ప్రజలు నమ్మి ఇలాంటి నాయకులను గెలిపిస్తే ప్రశాంతంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని వివాదాలకు నీలయంగా మార్చుతారని ఆరోపించారు. మోసపూరిత మాటలతో మోసం చేయడానికి వచ్చే నాయకులకు ప్రజలు తమ విలువైన ఓటుతో బుద్ధి చెప్పాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

కెసిఆర్ చెప్పిన సూపర్ స్పెషలిటి హాస్పటల్ ఏమైంది?

- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్

గోదావరిఖని, నవంబర్ 17, (మనం న్యూస్): సింగరేణి హాస్పటల్‌ను సూపర్ స్పెషలిటి హాస్పటల్‌గా చేస్తానని చెప్పిన కెసిఆర్. ఆ సూపర్ స్పెషలిటి హాస్పటల్ ఏమైందని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ ప్రశ్నించారు. శుక్రవారం గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పటల్ ను రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో ఉన్న పేషెంట్లను కలిసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ. రక్తాన్ని చెమటగా మర్చి పని చేస్తున్న కార్మికులకు రక్షణ కరువైదని అన్నారు.ఎంఆర్ఐ స్కానింగ్ లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి స్కానింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని,ఒక ప్రాముఖ్యత గల హాస్పటల్ నేడు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యంతో కార్మికులకు భద్రత లేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతాన్ని బొందల గడ్డగా చేసి, సింగరేణి సిఎస్ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు తీసుకుపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారుతనే ఈ ప్రాంతం బాగుపడుతదని తెలిపారు. ఆయనతో పాటు పాతపెల్లి ఎల్లయ్య యాదవ్, రవికుమార్, పెద్దెల్లి ప్రకాష్, బొంతల రాజేష్, మద్దెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది

- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి.

సిరిసిల్ల అర్బన్, నవంబర్ 17, (మనం న్యూస్): బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారనిపే కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. తంగళ్ళపల్లి మండల చింతలఠాణ, తాడూరు గ్రామ పలువురు గ్రామ స్థులుశుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చింతలఠాణ గ్రామం నుండి ఉప సర్పంచ్ నారాయణతో సహా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఏడుగురు బీఆర్ఎస్ నాయకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో మహేందర్ రెడ్డి సమక్షంలో చేరిన వారిలో తాడురు విన్ను, అనూప్, మనోహర్, బృహన్, అంజి, అనిల్, కలిల్, శ్రీను, చింతల ఠాణ ఉప సర్పంచ్ నారాయణ, వెంకటేశం, చంద్రయ్య, అగయ్య, అంజయ్య, కొమురయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.

అట్టహాసంగా సిఎస్‌కేఐ జాతీయ స్థాయి కరాటే పోటీల ప్రారంభోత్సవం

- కరాటె ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది
- మలేషియా గ్రాండ్ మాస్టర్ అనంతన్

కరీంనగర్, నవంబర్ 17, (మనం న్యూస్): నగరంలోని డా బీఆర్ అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో సిఎస్‌కేఐ జాతీయ స్థాయి కరాటే పోటీలు నేటి నుండి 3 రోజులు పాటు జరగనున్నాయి. ఈ పోటీలను శుక్రవారం మలేషియా గ్రాండ్ మాస్టర్ అనంతన్ ఈ కరాటే పోటీలకు 22 రాష్ట్రల నుండి 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలేషియా గ్రాండ్ మాస్టర్ అనంతన్ మాట్లాడుతూ కరాటే విద్య ప్రతి ఒక్కరికి అవసరం అని ముఖ్యంగా అమ్మాయిలు తప్పకుండా కరాటే నేర్చుకోవాలని తెలిపారు.కరాటే క్రీడా ద్వారా ప్రతి ఒక్కరిలో ఆత్మ విశ్వాసం పెంపొందించ చేస్తుందని మానసిక ఉల్లాసంగానికి ఎంతో దోహదపడుతుందని మనిషిలో ఒత్తిడిని దూరం చేసే ఆయుధం అని అన్నారు. అలాగే తమని తాము రక్షించే ఒక ఆయుధంగా కరాటే క్రీడా దోహద పడుతుందని తెలిపారు. మలేసియాలో కరాటేకు చాలా ప్రాధాన్యత ఉందని ప్రపంచంలోనే మొదటి క్రీడగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, చీఫ్ ఆర్గనైజర్ కరాటే సంగం రాష్ట్ర అధ్యక్షులు ఇ, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వి నరేందర్, కోశాధికారి సాయి కుమార్, చైర్మన్ కే. వసంత్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌరు రాజిరెడ్డి, సురభి వేణుగోపాల్, పాపయ్య, టోర్నమెంట్ ఇంఛార్జి మాడుగుల ప్రవీణ్, అర్ ప్రసన్న కృష్ణా, వంగల శ్రీధర్, పెద్ది సందీప్, అన్వర్ హుస్సేన్ పాల్గొన్నారు.

మైనారిటీలను మోసం చేసిన బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్

గోదావరిఖని, నవంబర్ 17, (మనం న్యూస్): మైనార్టీలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి రామగుండం ప్రజలు ఓటు తో తగిన బుద్ధి చెప్పాలని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మ క్కాన్సింగ్ పిలుపునిచ్చారు.శుక్రవారంగోదావరిఖని అశోక్ నగర్ లోని జమే మజిద్, పాత మున్సిపల్ వద్ద మజిద్‌లో మైనారిటీ సోదరులను మక్కాన్ సింగ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. కాం గ్రెస్ పార్టీతోనే మైనారిటీలకు న్యాయం జరుగుతుందని అన్నా రు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాం గ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పోరేటర్లు,మైనారిటీ సోదరులు ఉన్నారు.

యువత ఆధ్వర్యంలో ఘనంగా కెప్టెన్ జన్మదిన వేడుకలు

చిగురుమామిడి, నవంబర్ 17, (మనం న్యూస్): బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ ల క్ష్మీకాంతారావు 85వ జన్మదిన సందర్భంగా చిగురుమామిడి మండల యువత సింగపూర్ లోని, శుక్రవారం ఆయన నివా సంలో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కేకు క టింగ్ చేసి శాలువాతో సత్కరించారు.చిగురుమామిడి నుండి ఇంత దూరం వచ్చి శుభాకాంక్షలు తెలిపినందుకు యువత అం దరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీ ప్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు బొట్ల రవీందర్, యువజన విభాగం ఉపాధ్యక్షులు దుర్శెట్టి రమేష్ నాయకులు పీచు న రేందర్ రెడ్డి, కొత్తూరి భరత్ చంద్ర, పడాల ఆదిత్య తదితరు లు పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణ కోసం కెసిఆర్ కృషి

- మూడోసారి కెసిఆర్‌ను సిఎంగా చేయాలి
- రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి చందర్

గోదావరిఖని, నవంబర్ 17, (మనం న్యూస్): సింగరేణి కార్మికుల సమస్యలను, డిమాండ్లను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కారం చేస్తూ, సింగరేణి పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం ఆర్జీ-1 పరిధిలోని ఓసిపి-5 గనిపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గని ఆవరణలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్మికులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం కేసీఆర్ పాలనలో సింగరేణి కార్మికులకు సంక్షేమం చేకూరుతుందని, ఆయన గొప్ప ఆలోచనలను దేశ ప్రజలు అభినందిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు ఏనాడు కూడా కార్మికుల పక్షాన ఆలోచన చేయలేదని, వారి సంక్షేమాన్ని పట్టించుకోలేదని, ఆయా పార్టీలు కేవలం ఓట్ల కోసమే పరిమితమయ్యాయని విమర్శించారు. ఓసిపి-4 బంద్ అవుతున్న తరుణంలో కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయకుండా ఉండటానికి ఫైవ్ ఇంక్లైన్ గనిని ఓసిపి-5గా మార్చడం జరిగిందని అన్నారు. కార్మికులంతా ఒక్కతాటిపైకి వచ్చి రామగుండంలో గులాబీ జెండా ఎగిరే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కవిత కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో కేసీఆర్ కార్మికుల సంక్షేమం కోసం గొప్ప ఆలోచనలు చేస్తున్నారని తెలిపారు. సింగరేణిలో రాబోయే కాలంలో ప్రైవేటు మిషన్లను అడ్డుకొని, కార్మికుల ఉనికిని కాపాడుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో గోల్డెన్ షేక్ హ్యాండ్ పేరుతో కార్మికుల సంఖ్యను కట్టడి చేయడం జరిగిందని,బిజెపి పార్టీ సింగరేణి ప్రైవేటీకరణను చేసేందుకు ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణిలో కారుణ్య నియామకాల పేరుతో వారసత్వం ఉద్యోగాలను పునరుద్ధరించడంతో కార్మిక కుటుంబాల్లో ఆనందం వెల్లి విరిసిందని వివరించారు. బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ కోసం నిలబడితే,మన ముఖ్యమంత్రి కార్మిక సంక్షేమ కోసం నిలబడతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేస్తున్నారని, సంక్షేమ పాలన అందిస్తున్న కెసిఆర్ జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. సింగరేణి క్వార్టర్లలో కార్మికులు త్రాగునీటితో ఇబ్బందులు పడుతుండటంతో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసి, స్వచ్ఛమైన నీరు వచ్చే విధంగా చేశానని అన్నారు. అదేవిధంగా రామగుండం ప్రజానీకం కోసం మెడికల్ కళాశాల ఏర్పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక యువత ఉపాధి కోసం పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చే 30 కోట్లతో ఐటి పార్క్ కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏనాడు కూడా కార్మికుల కష్టాలను పట్టించుకోలేదని ఆరోపించారు. అంతేకాకుండా గతంలో కురిసిన భారీ వర్షాలతో వరదల్లో కార్మికులు చిక్కుకుపోగా, తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి వారిని రక్షించానన్నారు. ప్రతి సందర్భంలోనూ కార్మికుల పక్షాన నిలబడి. వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. కార్మిక లోకానికి ఎల్లప్పుడు వెన్నుదన్నుగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల ప్రచారాలను నమ్మవద్దని, వాటిని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో మళ్ళీ బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, మూడోసారి కెసిఆర్‌ని సిఎం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ బి.వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ గంద్ర దామోదర్ రావు, నగర మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్, ఇంజపురి పులేందర్, పాముకుంట్ల భాస్కర్, నాయకులు మాదాసు రామ్మూర్తి, జావిద్ పాషా, కనకం శ్యామ్సన్, మండ రమేష్, వడ్డేపల్లి శంకర్, నారాయణదాసు మారుతి, పర్లపల్లి రవి, జెవి రాజు, దేవ వెంకటేశం, ఇనుముల సత్యం, చెలుకలపల్లి శ్రీనివాస్, జిమ్మీ బాబు, నూనె శంకర్, సదానందం, మల్లారెడ్డి, నూతి తిరుపతి, కుడుదుల శ్రీనివాస్, తోకల రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

చల్ల హరిశంకర్‌ను డిప్యూటీ మేయర్‌ను చేసిన కెసిఆర్

కరీంనగర్, నవంబర్ 17, (మనం న్యూస్): నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ డిప్యూటీ మేయర్‌ను చేశారు. కరీంనగర్‌లో శుక్రవారం జరిగిన బిఆర్ఎస్ విజయ శంఖారావంలో కెసిఆర్ ప్రసంగిస్తూ హరిశంకర్ ను డిప్యూటీ మేయర్‌గా సంభోదించారు. ఆ సభకు అధ్యక్షత వహించిన సదరు నాయకుని సతీమణి కరీంనగర్ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా వ్యవహరిస్తున్నారు. కాగా సిఎం ప్రసంగాన్ని ప్రారంభిస్తూ వేదికపైనున్న నేతల పేర్లను చెబుతూ హరిశంకర్‌ను డిప్యూటీ మేయర్‌గా ప్రస్తావించడంతో సదరు నేతతో పాటు వేదిక పైన కూర్చున్న నాయకులు ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు. మహిళా ప్రజాప్రతినిధి భర్త పేరును ఆమె పదవికి అంటగట్టడమేమిటని పలువురు వ్యాఖ్యానించడం కనిపించింది. స్వయానా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగంలో తప్పులు దొర్లడమేమిటని ముక్కున వేలేసుకున్నారు.

బీసీలు ఐక్యమై పుట్ట మధును గెలిపించాలి

- అసెంబ్లీలో బీసీ వర్గాల కోసం పోరాటం చేయాలంటే బీసీ బిడ్డ పుట్ట మధును గెలిపించి అసెంబ్లీకి పంపాలి
- బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుడ్ల సమ్మయ్యబీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్

ముత్తారం, నవంబర్ 17, (మనం న్యూస్): బీసీలంతా ఐక్యంగా ఉండి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన బిడ్డ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ను మంథని ఎమ్మెల్యేగా గెలిపించుకోని, అసెంబ్లీకి పంపిస్తే అసెంబ్లీలో బీసీల కోసం గళం విప్పి బీసీల ఐక్యత కోసం పోరాటం చేస్తారన్నారు, బీసీలదే రాజ్యం కావాలంటే బీసీ బిడ్డ అసెంబ్లీలో ఉండాలని, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుడ్ల సమ్మయ్య, బీసీ సంఘం పెద్దపల్లి,జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ముత్తారం ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బీసీలు. అణిచివేతకు గురవుతున్నారని, బీసీలు ఎదగడానికి ఆర్ కిష్టయ్య ఎన్నో పోరాటాలు చేశాడన్నారు బీసీలు చట్టసభల్లో లేనందునే మన బీసీల గలం అసెంబ్లీ వరకు పోవడం లేదన్నారు బీసీ నాయకత్వం బలపడాలి అంటే మంథని నుంచి బీసీ నాయకున్ని అసెంబ్లీకి పంపే విధంగా ఐక్యమై పుట్ట మధును గెలిపించుకోవాలన్నారు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జడ్పీ చైర్మన్ పుట్ట మధును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీలందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇజ్జగిరి సాకేత్ ఎరుకల కిరణ్ పాల్గొన్నారు.

ప్రచార రథం అందజేసిన శ్రీధర్ బాబు అభిమానులు

ముత్తారం, నవంబర్ 17, (మనం న్యూస్): ముత్తారం మండల కేంద్రంలో శుక్రవారం కాసర్ల గడ్డ చౌరస్తా వద్దమంథని నియోజకవర్గంలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు గెలుపు కొరకు తమ వంతు సాయంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభిమానులు కాల్వశ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుల మనోహర్ రావు, విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు మీద అభిమానంతో ప్రచార రథము అందించామని, జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించామని, పల్లె పల్లెన ప్రతీ గల్లీన శ్రీధర్ బాబు గెలుపు కొరకు ఈ ప్రచార రథం తిరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ముత్తారం గ్రామ సర్పంచ్ తూటి రజిత రఫీ, ముత్తారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవేన సంపత్, వార్డు సభ్యులు గుడి రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుము గోపాల్, రామస్వామి, జక్కుల రమేష్, మల్యాల బాలు, జక్కుల రమేష్, అనుము ప్రశాంత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగులను గెలిపించాలని పూరెళ్ళ సరోజ ప్రచారం

కరీంనగర్, నవంబర్ 17, (మనం న్యూస్): బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్‌ను గెలిపించాలని కోరుతూబిఆర్ఎస్ నాయకురాలు పూరెళ్ళ సరోజ 55వ డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.

ఇసుక బుకింగ్ నిల్... లారీలు మాత్రం ఫుల్

- ఓడేడు నుంచి వేబిల్లు లేకుండా పట్టపగలే ఇసుక అక్రమంగా తరలిస్తున్న క్వారీ నిర్వహకులు
- పట్టించుకోని టీఎస్ఎండిసీ అధికారులు.. ఓడేడులో మానేరు వాగుపై ఇసుక క్వారీలో జరుగుతున్న భారీ అక్రమాలు

ముత్తారం, నవంబర్ 17, (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇసుక క్వారీల పరిమిషన్, టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లలకు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ బుకింగ్ కాకుండానే ఇసుక లారీలలో అక్రమంగా ఇసుకను తరలించకపోతున్న చిత్రం మీరు ఇప్పుడు పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు మానేరు ఇసుక

క్వారీలో చూడచ్చు. మానేరు క్వారీ నుంచి లారీలు వందల కొద్ది ఇసుక లారీలు అక్రమంగా పోతున్న పట్టించుకునే అధికారి ఏ ఒక్కరు కూడా లేరు అసలు జిల్లాలో యంత్రాంగం వ్యవస్థ ఉందా లేదా అని ప్రజలకు అర్థ మవుతుంది. దీంతో ఇసుక క్వారీల యాజమానులు పర్మిషన్ క్వారీలు అక్రమంగా ఇసుకను హైదరాబాద్కు తరలిస్తూ జిల్లాలో అందిన కాడికి దోచుకుంటున్నారు. కోట్ల రూపాయల అక్రమ వ్యవహారం అధికారులకు తెలియకుండానే నడుస్తుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ముత్తారంలో వే బిల్లులు గ్రామస్తులు అడుగుతే చూపించకుండా లారీలను దౌర్జన్యంగా తరలించకుపోయిన నిర్వాహకులను చూసి అసలు జిల్లాలో టీఎస్ ఎండిసీ. మైనింగ్ శాఖ ఉన్నట్లా లేనట్లా మండల ప్రజలు చర్చించుకుంటున్నారు కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులు ఎన్నికల విధుల్లో బిజీ బిజీగా ఉండడంతో ఇసుక కాంట్రాక్టర్లు అక్రమంగా లారీలు తరలించి కోట్లలో సంపాదిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వేబిలు లేకుండా పోతున్న లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆరు నెలల్లోగా నిర్వాసితుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం

- బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహారావు

వేములవాడ, నవంబర్ 17, (మనం న్యూస్): మిడ్ మానేర్ జలాశయంలో సర్వం కోల్పోయిన నిర్వాసితులను కాంగ్రెస్ నిండా ముంచి మోసం చేసిందని, మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఆరు నెలల్లోగా నిర్వాసితుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. శుక్రవారం వేములవాడ అర్బన్ మండలంలోని అనువురం, గుర్రంవాని పల్లి గ్రామాల్లో జడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రారంభమైన మిడ్ మానేరు జలాశయ నిర్మాణాన్ని పెండింగ్‌లో పెట్టి, నిర్వాసితులకు సరైన ప్యాకేజ్ ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. సర్వం కోల్పోయి అష్టకష్టాల్లో ఉన్న నిర్వాసితులను ఆదుకున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రాజెక్టును పూర్తి చేసి, నిర్వాసితులకు న్యాయం చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఇంకో 28కోట్ల రూపాయలు కేటాయిస్తే ముంపు గ్రామాల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని తెలిపారు. అనుపురం గ్రామంలోని బుడగజంగాల వాసులకు దళిత బంధు, నాన్ నోటిఫైడ్ ఇండ్ల పట్టాలు ఇప్పించడంతో పాటు ముంపు గ్రామాల్లోని మిగిలి ఉన్న ఇతర సమస్యలతో పాటు చిన్న గ్రామమైన గుర్రంవాని పల్లిలో ఉన్న అన్ని రకాల సమస్యలను గెలిచిన 6నెలల్లోపు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు, వైస్ ఎంపీపీ రవి చందర్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఊరడి ప్రవీణ్, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, ప్యాక్స్ చైర్మన్ కృష్ణ దేవరావు, సర్పంచులు వెంకటరమణ రావు, లక్ష్మారెడ్డి, రామ్ రెడ్డి, స్వయం ప్రభ, రేగులపాటి రాణి, రంగు రాములు సత్తెమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిజాయితీగా ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 17, (మనం న్యూస్): ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటేసేలా అవగాహన కల్పిస్తూ, విస్తృత ప్రచారం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులకు ఓటరు అవగాహన కోసం నిర్వహించిన ప్రత్యేక వర్క్ షాప్, స్వీప్ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పాల్గొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భారత ఎన్నికల సంఘం సూచించిన మేరకు ఓటు ప్రాధాన్యతను గురించి తల్లి తండ్రులు, కుటుంబ సభ్యులు, ప్రజలకు వివరించి, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా స్వేచ్ఛగా నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో ఓటుహక్కును వినియోగించుకోవాలని తెలిపారు. చదువుతోపాటు ప్రజాస్వామ్యంపై అవగాహన కలిగి ఉండాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా గుర్తించబడి, భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటును సద్వినియోగం చేసుకోలేనప్పుడు, ప్రశ్నించే హక్కును కొల్పోతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తరువాత విద్యార్థులందరు మరికొంత మందికి ఓటు హక్కును గురించి వివరించాలని కోరారు. భవిష్యత్తులో ఓటు హక్కు పొందే విద్యార్థులు తర్వాతి ఎన్నికలలో మంచి వాతావరణం ఏర్పాటు చేయడానికి దోహదపడతారని, అంతేకాకుండా ప్రస్తుత ఎన్నికలో ఓటింగ్ శాతం పెంచడానికి తోడ్పడుతారని, నిజాయితీతో ఓటింగ్ జరడంలో తగు పాత్ర వహిస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి రామాచారి, జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, అసిస్టెంట్ స్వీప్ నోడల్ అధికారి రవీందర్, జిల్లాలోని వంద కళాశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజయ రమణారావు గెలుపుకై వైస్ ఎంపీపీ దంపతుల ఇంటింటా ప్రచారం

ఎలిగేడు, నవంబర్ 17, (మనం న్యూస్): పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు గెలుపు కై ఎలిగేడు మండల వైస్ ఎంపీపీ దంపతులు బుర్ర వీరస్వామి వాణి గౌడ్ ఎలిగేడు మండల కేంద్రంలో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించి ఆరు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలపై వివరించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి విజయ రమణారావు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు మామిడాల రమేష్, తాటి పెళ్లి సతీష్ బాబు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రంగు శ్రీనివాస్ నాయకులు రాంబాబు శ్రీనివా స్ తదితరులు పాల్గొన్నారు.



ఆటో ట్రాలీ ఢీకొని బాలుడి మృతి

జమ్మికుంట, నవంబర్ 17, (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆకుల సిద్ధార్థ(16) అనే బాలుడు శుక్రవారం తెల్లవారుజామున ఆటో ట్రాలీ ఢీకొని మృతి చెందారు. మృతుడి తండ్రి రాజు తెలిపిన వివరాల ప్రకారం తన కుమారుడు ఓ పూల షాపులో కూలీగా పని చేస్తూ అక్కడే పడుకున్నాడు. కృష్ణ కాలనీలో ఉంటున్న తన మిత్రుడు గౌస్ ద్విచక్ర వాహనంపై తీసుకొని హుజూరాబాద్ వైపు నుండి జమ్మికుంటకు తిరిగి వస్తుండగా ఫ్లైఓవర్ పై ఉన్న ఆటో ట్రాలీని ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన గౌస్ కు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అతడి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. బాలుడి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రమేష్ తెలిపారు.

కాంగ్రెస్‌కు 75 సీట్లు ఖాయం

- అభివృద్ధంతా కాంగ్రెస్ చేసిందే
- బిఆర్ఎస్ చేసిందేమీ లేదు
- ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్

కరీంనగర్ కలెక్టరేట్, నవంబర్ 17, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 75 సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ జోస్యం చెప్పారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్‌తోనే జరిగిందని, తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బిఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్‌ను దోషిగా చూపెడుతున్నారన్నారు. కానీ నిజానికి కాంగ్రెస్ చేసిన అభివృద్ధికి మించి బిఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ఉద్యమం చేస్తే తెలంగాణ రాలేదని, ప్రజా ఉద్యమంతోనే తెలంగాణ వచ్చిందన్నారు. ధరణి మూలంగా రైతులు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ధరణి మూలంగా అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. కాలేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రింగ్ రోడ్డులో వేలకోట్ల అవినీతి జరిగిందన్నారు. అవినీతి, అక్రమాలే ధ్యేయంగా మోసపూరితంగా వ్యవహరిస్తోన్న బిఆర్ఎస్‌ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బోయినపల్లి చంద్రయ్య, రామ్మూర్తి పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన పెంట సత్యనారాయణ

కరీంనగర్, నవంబర్ 17, (మనం న్యూస్): కరీంనగర్ కార్పొరేషన్‌లోని 15వ డివిజన్ మాజీ కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకులు పెంట సత్యనారాయణ ఆయన అనుచరులతో కలిసి శుక్రవారం బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వారికి బిజెపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అదే విధంగా మంచిర్యాల జిల్లాకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘు, పార్టీ జిల్లాల నేతలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ మాయమాటలు నమ్మితే మరోసారి మోసపోవడమే

- బిజెపి, బిఆర్ఎస్‌లు కలిసే కుట్రలు చేస్తున్నాయి..
- ఎన్ని కుతంత్రాలు పన్నినా హస్తం హవాను అడ్డుకోలేరు
- ఆశీర్వదించండి.. సమగ్రాభివృద్ధి చేసి చూపిస్తా
- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్

కొత్తపల్లి, నవంబర్ 17. (మనం న్యూస్); బిఆర్ఎస్ మాయమాటలను నమ్మితే మరోసారి మోసపోకతప్పదు.. కెసిఆర్ సంక్షేమ పథకాల మోజులో పడితే కష్టాలు కొనితెచ్చుకోవడమే.. గత తొమ్మిదిన్నరేళ్లుగా అమలు చేసే ఆలోచన రాని కెసిఆర్, ఇప్పుడు మళ్లీ చేస్తానంటూ ముందుకు వస్తున్నారు.. ఆ మాయ మాటలకు కాలం చెల్లింది.. బిఆర్ఎస్, బిజెపిలు కలిసే కుట్రలకు పాల్పడుతున్నాయన్నది ప్రజలు గమనించారు.. ఈ ఎన్నికల్లో వారి కుతంత్రాలకు తెరదించి.. సంక్షేమ పాలననందించే కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.. రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ స్థానంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక సీట్లు గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పరచడం ఖాయమైంది.. అంటూ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో విసిగి వేసారిన ప్రజలు, కాంగ్రెస్‌తోనే అన్ని రకాల మేలు జరుగుతుందని భావిస్తున్నారన్నారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలం గుంటూరు పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు, నాయకులు, కార్యకర్తలు ఆయనకు గజమాల, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు, కుంకుమ తిలకంతో స్వాగతించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గాన్ని సమూలంగా అభివృద్ధి చేసేందుకే తాను ఎన్నికల బరిలో దిగినట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలు, ఇబ్బందులు తెలిసిన బొమ్మకల్ ప్రాంత బిడ్డగా ప్రజలకు సేవనందించేందుకు వస్తున్నట్లు తెలిపారు. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్, బీజేపీల మాటలు నమ్మి మోస పోయామని, ఈ సారి ప్రజలు మోసపూరిత హామీలను నమ్మొద్దన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు సంతోషంగా లేరని, కేసిఆర్ ప్రకటించే సంక్షేమ పథకాల మోజులో పడితే మన కష్టాలు మనమే తెచ్చుకున్నట్లవుతుందన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను ఎందుకు తగ్గించలేదని, నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలేదని, యువతకు ఉద్యోగ అవకాశాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న పక్క రాష్ట్రాల్లో 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తుందని, కర్ణాటక రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మ్యానిఫెస్టోను కాపీ కొట్టి 500లకే గ్యాస్ ఇస్తామంటే 400ల కే ఇస్తామని, మేము 4వేల పెన్షన్ ఇస్తామంటే 5వేల పెన్షన్ ఇస్తామని, మేము మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల మహిళలకు 2500 ఇస్తామంటే సౌభాగ్య లక్ష్మి కింద 3వేలు ఇస్తామని చెప్తున్న బిఆర్ఎస్ నాయకులు ఇంత కాలం ఏం చేశారో ప్రజలు ఆలోచించాలన్నారు. పెన్షన్లను సమయానికి అందించని బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే కొత్త పెన్షన్లను ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత పెరిగిపోయిందని, ఉన్నత చదువులు చదవి ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు మద్యం దుకాణాలను విచ్చలవిడిగా నిర్వహిస్తూ యువతను మద్యానికి బానిసలు చేస్తూ జీవితాలను నాశనం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు మండలానికో స్టడీ సెంటర్ లు, డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తామని హామీ ఇచ్చారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనన్నారు. ఈ ఎన్నికలలో నిండు మనసుతో ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, సిపిఐ నాయకులు శ్యామల కొమురయ్య, సీనియర్ నాయకులు మొహమ్మద్ జాఫర్, జావిద్, అమ్ముల శంకర్, తెగెళ్ళ లక్ష్మయ్య, ఎరువ రవి, పిల్లి రమేష్, అకిరెడ్డి నాగరాజు, అకిరెడ్డి అశోక్, జమీల్, బోనాల హరీష్ యాదవ్, అకిరెడ్డి అనిల్ పటేల్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వంద మంది నాయకులు

పురమల్ల శ్రీనివాస్ ప్రచార కార్యక్రమం సందర్భంగా ఇరుకుల్ల గ్రామానికి చెందిన దాదాపు వంద మంది ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇరుకుల్ల గ్రామానికి చెందిన నాయకులు బుర్ర బాబు గౌడ్ ఆధ్వర్యంలో చేరిన నాయకులు, కార్యకర్తలకు శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.-

కాంగ్రెస్‌లో చేరిన యువ న్యాయవాది సిరిగిరి శ్రీకాంత్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 17, (మనం న్యూస్): తెలంగాణ సాధించుకున్నది ప్రజల కోసమా.! దొరల కోసమా.? అని యువ న్యాయవాది సిరిగిరి శ్రీకాంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో సిరిగిరి శ్రీకాంత్ వంద మంది యువకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ నాయకత్వంలో పార్టీలో చేరారు. వారికి ఆది శ్రీనివాస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇళ్లు ఇచ్చారా.!లేక భూమి పంచారా.! అంటూ బిఆర్ఎస్ కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. బడ్జెట్ తాకట్టు పెట్టి తెచ్చిన రూ. 5 లక్షల కోట్ల అప్పుతో ప్రజలకు చేసేందేమి లేదన్నారు.ప్రజల సంపదను ఎవరి జేబుల్లోకి వెళ్లిందో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తుందని, నిరుద్యోగులకు నియామకాలను చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బలహీన వర్గాలకు చెందిన ఆది శ్రీనివాస్ గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీమా మహేష్, న్యాత మహేష్, పిట్టల చంద్రశేఖర్, దారస్రావన్, రొండి అజయ్, కనగర్తి పరుశురాం, పిట్టల అనిల్, కౌశిక్, పిట్టల నరసయ్యలతో పాటు దాదాపు 90 మంది యువకులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన ఉప సర్పంచ్ అశోక్

వేములవాడ, నవంబర్ 17, (మనం న్యూస్): వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరి గ్రామ ఉప సర్పంచ్ పెండ్యాల అశోక్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అశోక్ కు గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతో పాటు పార్టీలో చేరిన దాదాపు 100 మంది గ్రామస్తులను చల్మెడ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు ఆధ్వర్యంలో గులాబీ పార్టీలో చేరిన నాయకులకు సరైన గుర్తింపు ఉంటుందన్నారు. వేములవాడలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.తదనంతరం అశోక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు.నవంబర్ 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చల్మెడ గెలుపు కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రవి చందర్ రావు, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, గ్రామ సర్పంచ్ రాసురి రాజేశం, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్, ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు సందనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిజేపి గడప గడప ప్రచారం

జగిత్యాల, నవంబర్ 17, (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని సారంగాపూర్ మండలంలో నగునూర్, లచ్చకపేట గ్రామాలలో గడపగడపకు బిజేపి కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న, అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఓటర్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో బిజేవైయం జిల్లా అధ్యక్షుడు రెంటం జగదీష్, బిజేవైయం మండల అధ్యక్షుడు దీటి వెంకటేష్, బూత్ అధ్యక్షులు ఏలేటి రంజిత్ రెడ్డి, గోపినేని భూమేష్, లెక్కల సందీప్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బాదినేని జమున, చెట్లపెల్లి భాస్కర్, చిట్యాల భూమారెడ్డి, సిద్దం మహేష్, కంబం వెంకటరెడ్డి, కార్యకర్తలు, నాయకులు, యువకులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

మంచిర్యాలలో బిఆర్ఎస్ ఫ్లెక్సీల కలకలం

- ఫ్లెక్సీ కడుతూ జారిపడ్డ మాజీ కౌన్సిలర్
- రెండు కాళ్లకు తీవ్ర గాయాలు

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 17, (మనం న్యూస్): కెటిఆర్ పర్యటన సందర్భంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసే యత్నంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలపాలయ్యారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాష్ట్ర మంత్రి కేటిఆర్ మంచిర్యాలకు వచ్చిన సందర్భంగా ఫ్లెక్సీలు కడుతూ కింద పడిపోగా, ఆయన రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలోని హమాలి జెండా సమీపంలో ఫ్లెక్షి కట్టే సందర్భంలో కిందపడిపొయారు. అది గమనించిన స్థానికులు వెంటనే దగ్గరలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. కాళ్లకు బలమైన గాయాలు కావడంతో వైద్యులు చికిత్స అందించారు. బొట్ల సత్యనారాయణకు ఇదివరకే ఓ కాలుకు సర్జరీ జరిగింది. అందులో ఇప్పటికి కాలులో ఓ రాడ్ కూడా ఉందని దానితో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని స్నేహితులు తెలియజేశారు.

రైతు బాంధవుడు అరవింద్‌నే గెలిపించుకుందాం

- 6వ వార్డు బిజేపి నాయకులు

కోరుట్ల,నవంబర్17 (మనం న్యూస్) : నిత్యం ప్రజా, రైతు సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరుట్ల బిజేపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించాలని ఆరో వార్డు బిజేపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత కొన్ని నెలల నుండి గ్రామపంచాయితిగా ఉన్న మా గ్రామం అభివృద్దిలో చాలా వెనుక బడిపోయిందని నాయకులు ఆర్థికంగా కోట్లకు ఎదుగుతున్నారు కాని గ్రామం అభివృద్ది కుంటు పడిపోయిందని ప్రజలకు వివరించారు. ప్రశాంతంగా ఉన్న పచ్చని పల్లెటూరును కోంతమంది వారి స్వార్థ రాజకీయాల కోసం డబ్బులు తీసుకుని అమ్ముడుపోయి గ్రామాన్ని విలీనం చేశారని స్పష్టం చేశారు. గ్రామంగా ఉన్నప్పుడే చెందిన అభివృద్ది తప్ప మున్సిపల్ లో విలీనం తర్వాత అన్ని రకాల టాక్స్‌లు పెరిగాయి తప్ప అభివృద్దికి మాత్రం నోచుకోవడం లేదని ఆరోపించారు. ఈ వార్డులో సమస్యలు తీరాలంటే నిస్వార్థమైన ఎమ్మెల్యేను ఎన్నుకోని అనంతరం ఉత్తమ కౌన్సిలర్‌ను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వార్డులో తిరుగుతుంటే ప్రజలు వారి సమస్యలు చెప్పుకుంటూ తీవ్ర అసంత్రుప్తితో ఉన్నారని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బిజేపి నాయకులు ఎర్ర రాజేందర్, మామిడి మల్లేషం, జాగిలం శంకర్, బిజేపి మాజి పట్టణ అధ్యక్షులు పట్టపురం యాదవ్‌గౌడ్, కచ్చు మల్లేషం, శివయ్య, సంపతి మల్లేషం, ఆరవ వార్డు ప్రజలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- లంచం తీసుకుంటున్న మేనేజర్ శ్రీహరి, బిల్ కలెక్టర్‌ల అరెస్ట్

లక్షేట్టిపేట్, నవంబర్ 17, (మనం న్యూస్): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా మేనేజర్ శ్రీహరి, బిల్ కలెక్టర్ మహేందర్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ పరిధిలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్ అనే వ్యక్తి తన ఇంటికి(రేకుల షెడ్) నెంబర్ కేటాయించడానికి మే నెలలో మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొన్నాడు.ఇంటి నెంబర్ కేటాయించడానికి రూ. లక్ష లంచంగా ఇవ్వాలని మేనేజర్ శ్రీహరి డిమాండ్ చేశాడన్నారు. అటు పిమ్మట రెండు నెలల తర్వాత రూ.80 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు వివరించారు.బాధితుడు శ్రీనివాస్ మరో నెల రోజుల తర్వాత వెళ్లి మున్సిపల్ కమీషనర్ ను కలవడానికి ప్రయత్నం చేస్తే కలువకుండా అడ్డుకొని చివరికి రూ.50 వేల రూపాయలు ఇవ్వమని కోరగా బాధితుడు శ్రీనివాస్ చివరికి రూ.15 వేల ఇవ్వడానికి ఒప్పుకొని బాధితుడు ఆదిలాబాద్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడన్నారు.దీంతో ఈ రోజు ఉదయం బాధితుడు శ్రీనివాస్ నుండి రూ.15 వేలు లంచం తీసుకొంటున్న సమయంలో మేనేజర్ శ్రీహరి, బిల్ కలెక్టర్ మహేందర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కరీంనగర్ కోర్ట్ లో హాజరుపరుస్తున్నట్లు డీ ఎస్పీ రమణ మూర్తి తెలిపారు.

నీలిమయమైన చందుర్తి మండలం

- జోరుగా గోలి మోహన్ ప్రచారం

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 17, (మనం న్యూస్): వేములవాడ నియోజకవర్గ బిఎస్పీ అభ్యర్థి డాక్టర్ గోలి మోహన్ ప్రచార కార్యక్రమాన్ని జోరుగా సాగిస్తున్నారు. శుక్రవారం చందుర్తి మండలం మర్రిగడ్డ, జోగాపూర్, మల్యాల, చందుర్తి, ఎనుగంటి గ్రామాలలో మోహన్ గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాలంతా నీలి జెండాలతో నిండిపోయాయి. ఈ సందర్భంగా చందుర్తిలో నిర్వహించిన రోడ్ షోలో డాక్టర్ గోలి మాట్లాడుతూ చందుర్తి మండలం వెనుకబడ్డ ప్రాంతం కాదనీ, నాయకుల స్వలాభం కోసం వెనుకకు నెట్టేయబడిన ప్రాంతమన్నారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే చందుర్తి మండలంలో విద్యార్థుల ఉన్నత చదువుల కోసం మంచి లైబ్రరీ కట్టిస్తానని పేర్కొన్నారు. స్కూల్స్ అన్ని డిజిటలైజేషన్ చేయిస్తాననీ, యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని ప్రకటించారు. అలాగే సంవత్సరానికి ఒక జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని వెల్లడించారు. వేములవాడ ప్రాంతంలో ఇద్దరు దొరలు, ఒక బీసీ నాయకునికి యుద్ధం జరుగుతుందనీ, ఈ యుద్ధంలో బీసీ నాయకున్ని గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రతి ఒక్క వ్యక్తి ఏనుగు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, మహిళలు, యువకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అధికార బిఆర్ఎస్‌కు ఎన్నికల నిబంధనలు వర్తించవా..?

మంచిర్యాల, నవంబర్ 17, (మనం న్యూస్): మంచిర్యాల పట్టణంలో శుక్రవారం నిర్వహించిన కెటిఆర్ రోడ్ షో సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చర్చనీయాంశంగా మారాయి. పట్టణంలోని ఫ్లె ఓవర్ బ్రిడ్జి దగ్గర కెటిఆర్, దివాకర్ రావు ఇతర నాయకుల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇతర పార్టీలకు చెందిన ఫ్లెక్సీలపై సవాలక్ష నిబంధనలు విధిస్తోన్న సంబంధిత అధికారులు, అధికార బిఆర్ఎస్ పట్ల ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. బిఆర్ఎస్ హోర్డింగ్ ఏర్పాటు చేసిన విషయమై ఆర్డీవో రాములును వివరణ కోరగా, పబ్లిక్ ప్లేస్‌లో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ఎన్నికల నియమావళికి వ్యతిరేకమని పేర్కొన్నారు. అయినప్పటికీ యథేచ్ఛగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, కెటిఆర్ పర్యటన ముగిసిన వెంటనే వాటిని ఆగమేఘాల మీద తొలగించడం గమనార్హం.

నేతకానీ వర్గం దుర్గం చిన్నయ్య వెంటే పని చేస్తుంది

బెల్లంపల్లి, నవంబర్ 17, (మనం న్యూస్) : నేతకానీ వర్గం దుర్గం చిన్నయ్య వెంటే పనిచేస్తుందని మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పొట్టాల నాగరాజు అన్నారు.బెల్లంపల్లి పట్టణంలోని బాబు క్యాంప్ ప్రెస్ క్లబ్‌లో నిర్వాహంచిన సమావేశంలో నేతకానీ మహర్ నాయకులు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం నేతకాని వర్గానికి చెందిన ఒక్కే ఒక్క ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బెల్లంపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ ఫలాలు అందచేసిన ఘనత దుర్గం చిన్నయ్యదే అని అన్నారు. నేతకానీ వర్గం అంత ఒక్కటై గత ఎన్నికలలో ఎలాగైతే గెలిపించరో దుర్గం చిన్నయ్యని,వెంకటేష్ నేత ని రానున్న ఎన్నికలో కూడా అంతకు మించి మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత నేతకానీ వర్గంపైన ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పొట్టాల నాగరాజు, రాష్ట్ర నాయకులు దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి, జిమ్మిడి కుమార్, సోదారి తిరుపతి, జాడి రమేష్, కోటరాజం, సోదారి రాజకుమార్, సెగ్గంసంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మచ్చలేని నాయకుడు అరవింద్‌ను గెలిపించాలని బిజేపి నాయకుల ప్రచారం

కోరుట్ల, నవంబర్ 17, (మనం న్యూస్): మచ్చలేని నాయకుడు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపి అరవింద్ ను ఎమ్మెల్యేగా గెలిపించి అభివృద్ది చేసుకుందామని బిజేపి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం నరేంద్రమోడి ప్రభుత్వం అన్ని రకాలుగా క్రుషి చేస్తుందని బీసీలకు ముఖ్యమంత్రి పదవి ఇస్తానని గోప్ప నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఎస్సీలకు అనేక ఏళ్లుగా వర్గీకరణ ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్న ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవని కేవలం నరేంద్రమోడి ఎస్సి వర్గీకరణ చేస్తానని హామి ఇచ్చారని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం బిజేపి ప్రభుతం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ఎలాంటి స్కాములు లేకుండా అవినీతి లేకుండా ఉత్తమ పాలన అందిస్తుందని అలాంటి ప్రభుత్వంలో ఉన్న నాయకులను గెలిపించాలని అరవింద్ అన్నను భారీ మెజారిటితో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజేపి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ యాదగిరి బాబు, సీనియర్ నాయకులు ఇందూరి తిరుమల వాసు, పీసరి నరసయ్య, పోతుగంటి శ్రీనివాస్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బిఆర్ఎస్, బిజేపి, ఎంఐఎం ఒకటే

- కేసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడు
- ఆర్మూర్‌లో గూండాగిరిని తరిమికొట్టండి
- 6 గ్యారెంటీలను అమలు చేస్తాం
- 5 రాష్ట్రాలలో కాంగ్రెస్ విజయం ఖాయం
- వినయ్‌రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించండి
- మహారాష్ట్ర మాజి ముఖ్యమంత్రి అశోక్ చౌవాన్

ఆర్మూర్, నవంబర్ 17, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో పోటీలో ఉన్న బిఆర్ఎస్, బిజేపి, ఎంఐయం ఒకటేనని, ఈ మూడు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి కాబట్టి ఓటర్లు ఆలోచించి కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని మహారాష్ట్ర మాజి ముఖ్యమంత్రి అశోక్ చవాన్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ శ్రావణ్ గార్డెన్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పోద్దుటూరి వినయ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పోలింగ్ బూత్‌స్థాయి నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంఐఎం కాంగ్రెస్ ఓట్లను చీల్చడానికి బిఆర్ఎస్, బిజేపికి మద్దతు ఇస్తుంది కాబట్టి మైనార్టిలతో పాటు అన్ని వర్గాల వారు చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బిఆర్ఎస్ కు ఓట్లు వేస్తే ఓట్లు చీలిపోతాయని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పదేళ్లలో డబుల్‌బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వక మోసం చేశారన్నారు. ఈ ఎన్నికలలో బిజేపి మూడో స్థానంలో ఉందన్నారు. ఆర్మూర్‌లో వినయ్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ప్రతి ఒక్కరు వినయ్‌రెడ్డిగా భావించి బూత్‌స్థాయిలో కష్టపడి

పనిచేసి కాంగ్రెస్ పార్టిని భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టి ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బూత్ కమిటిసభ్యులు పోలింగ్ రోజు అతి జాగ్రత్తగా వ్యవహరించాలని ఏమరపాటుగా వ్యవహరించవద్దని, పోలింగ్ కేంద్రాలలోని ఏజెంట్లు నిర్లక్ష్యంగా ఉండవద్దన్నారు. ఆర్మూర్‌లో గుండాగిరి ని తరిమికోట్టి స్వచ్ఛమైన వినయ్‌రెడ్డిని గెలిపించాలన్నారు. 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టి రాష్ట్రంలో ఐదు లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. 40 కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్లకు పెంచి కేసిఆర్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. కేసిఆర్ డ్రీమ్‌ప్రాజెక్టు అయిన మేడిగడ్డ నాణ్యత లేక కుప్పకూలిందన్నారు. సోనియాగాంధి ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడగానే రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫి చేస్తామని చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం రాజస్థాన్, కర్ణాటక అమలు చేసిందన్నారు. మైనార్టిలకు ఇచ్చిన హామిలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టి గెలిస్తే అదే ఊపులో మహారాష్ట్రలో సైతం గెలుస్తామని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజ

యం సాధింస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తుందని, ప్రతి గ్రుహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఖచ్చితంగా ఇస్తుందని పేర్కొన్నారు. అంతకుముందు మాజి ముఖ్యమంత్రి అశోక్ చవాన్ సమక్షంలో వివిధ పార్టీల నుంచి రాజీనామా చేసిన నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో ఏఐసిసి ప్రతినిధులు డాక్టర్ అంజలి, జహర్, మాజి ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ మాజి చైర్మెన్ ధర్మపురి సంజయ్, కాంగ్రెస్ నాయకులు గోర్త రాజేందర్, మార చంద్రమోహన్, యాల్ల సాయిరెడ్డి, మంధని శ్రీనివాస్‌రెడ్డి, సాయిబాబా గౌడ్, మాజి ఎంపిపి ఇట్టడి భాజన్న, మండల పార్టి అధ్యక్షులు, జీవన్, విజయ్, మంద మహిపాల్, మహమూద్ అలీ, రవికాంత్‌రెడ్డి, ఎస్‌కె బాలు, మాజిద్, జిమ్మి రవి, మూగ ప్రభాకర్, నారాయణ, ఏఐసిసి పిసిసి ప్రతినిధులు నియోజకవర్గ నాయకులు బూస్తాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, నవంబర్ 17, (మనం న్యూస్) : మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన భూంపల్లి కళ్యాణి వివాహానికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. వివాహానికి డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకొని మానవత్వంతో నిరుపేద కుటుంబానికి చేయూతనందించారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సాధక్ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు కుమార్, సీనియర్ నాయకులు గొల్ల రాములు, అంజిరెడ్డి, లింగం, రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు

నిజాంపేట, నవంబర్ 17, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని మండల పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దేశాయ్ బీడి కార్మికులకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి అర్థమయ్యే విధంగా వివరించారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి పద్మా దేవేందర్‌రెడ్డిని హ్యాట్రిక్ దిశగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగరాజు, నాయకులు, కొమ్మాట బాబు, ఎండి. అబ్దుల్, వై. వెంకటేశం, స్వామి గౌడ్, మావురం రాజు, లక్ష్మణ్, రామా గౌడ్, మహేష్, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో మాజీ జెడ్పిటిసి బిజ్జ సంపత్

నిజాంపేట, నవంబర్ 17, (మనం న్యూస్): ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బచ్చురాజుపల్లి గ్రామంలో మాజీ జెడ్పిటిసి బిజ్జ సంపత్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ ఏ గడపకు వెళ్లినా పద్మా దేవేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రజలు తమ మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతీ ఇంటికి అందాయన్నారు. నూతన మేనిఫెస్టోను ప్రజలకు క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజల అభిమానం చూస్తుంటే ఖచ్చితంగా ముచ్చటగా మూడోసారి నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే భోధన్ అభివృద్ధి పథంలో పయనింపజేస్తాం



బోధన్, నవంబర్ 17, (మనం న్యూస్): ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే భోధన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తానని బిజేపి అభ్యర్థి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని సిద్దాపూర్ కల్దార్కి ఖర్డం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రెండుసార్లు మంత్రిగా పనిచేసిన సుదర్శన్ రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా షకీల్ నియోజకవర్గ అభివృద్ధికి ఏ మాత్రం పాటుపడలేదన్నారు. వారి వ్యాపారాలు అభివృద్ధి చేసుకున్నారు తప్ప నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి ఏ మాత్రం క్రుషి చేయలేదని విమర్శించారు. కరోనా సమయంలో మంత్రి సుదర్శన్ రెడ్డి ప్రజలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఎన్నికల ఎన్నికల సమయంలో నిజాం చక్కెర కర్మాగారాన్ని ప్రారంభిస్తామని ఇచ్చిన హామిని బిఆర్ఎస్ పార్టీ మర్చిపోయిందన్నారు. బోధన్ ప్రజల సంక్షేమం కోసం నిరతరం క్రుషి చేస్తామని ఒకసారి భారతీయ జనతాపార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి సీనియర్ నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి అడ్డూరి శ్రీనివాస్, నరసింహారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బిజేపిలో కోనసాగుతున్న చేరికలు



ఆర్మూర్, నవంబర్ 17, (మనం న్యూస్) : ఆర్మూర్ బిజేపి అభ్యర్థి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు కోనసాగుతున్నాయి. శుక్రవారం నాడు ఉదయం నుంచి చేరికలు జరిగాయి. డోంకేశ్వర్ మండలం గంగసరం గ్రామ మాజి సర్పంచులు ముగ్గురు, మక్లూర్ మండలం అమ్రాద్‌కి చెందిన 4 వార్డు సభ్యులు, వజ్లబాపూర్ నుండి 30 మంది అలాగే ఆర్మూర్ పట్టణ కేంద్రానికి చెందిన తిరుమల కాలని రిటైర్డ్ ఉద్యోగులు, దోబిగల్లికి చెందిన రజక జెనసేన సేవా సంఘం, అశోక్ నగర్‌కి చెందిన పద్మశ్రీ యూత్, డిప్రెంట్ యూత్, జమ్మన్ చెట్టు కాలనికి చెందిన గంగపుత్రులు, ఫతేపూర్ నుండి బిఆర్ఎస్ నుండి సీనియర్ నాయకులు, ఏనుగుల నాగరాజ్, ప్రస్తుత ఉపసర్పంచ్ రంజిత్‌రెడ్డి వారి అనుచరులతో రాకేష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో బిజేపిలో చేరారు. ఈసందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి పాలనకు ముగింపు పలకడం కోసం బిజేపికి ఓటు వేయాలని అందరికి పథకాలు చేర్చే భాధ్యత తనది అని గెలిచిన ఏడాదిలోపు ఇండ్ల నిర్మాణం చేపడతామని దొంగ జీవన్‌రెడ్డికి ఓట్లు వేసి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బిజేపి అసెంబ్లీ కన్వీనర్ పాలిపు రాజు, కంచెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ప్రజాప్రతినిధులు, నాయకులు

మానకొండూర్, నవంబర్ 17, (మనం న్యూస్): బిఆర్ఎస్, బిజెపిలతో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మానకొండూర్ మండలం ఉటూరు ఎంపిటిసి సభ్యులు గోపు మమత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, కనుకుట్ల శృతి, మధు, ఊటూర్ సింగిల్ విండో డైరెక్టర్ మల్లేష్, వన్నారం గ్రామానికి చెందిన తాడికల్ సింగిల్ విండో మాజీ చైర్మన్, ప్రస్తుత డైరెక్టర్ పోలాడి హన్మంత రావుతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలున్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్ధమయ్యారు

- జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్
- కాంగ్రెస్‌లో చేరిన రవీందర్

చిగురుమామిడి, నవంబర్ 17, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, సమగ్రాభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధమయ్యారని చిగురుమామిడి జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీని వీడిన ఆయన శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పొన్నం కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షతో జరిగిన ఉద్యమం సందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసిన తాను తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నట్లు తెలిపారు. అదే సందర్భంలో టిఆర్ఎస్‌లో చేరి క్రియాశీలకంగా వ్యవహరించినట్లు గుర్తు చేశారు. అయితే ఉద్యమ ఆకాంక్షలు ఓ వైపేతే టిఆర్ఎస్ పార్టీ తీరు మరోలా తయారైందన్నారు. కారు, ఖద్దర్ చొక్కా, డబ్బులున్న వారికే బిఆర్ఎస్ అధిష్టానం ప్రాధాన్యతనిస్తూ వస్తోందని విమర్శించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేద, మధ్య తరగతి ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నూ జరిగిన అభివృద్ధి నామమాత్రమేనన్నారు. కేసిఆర్ పేర్కొంటున్న సంక్షేమ పథకాలు నియోజకవర్గంలోని అర్హులైన నిరుపేద ప్రజలకు అందలేద

ని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన ప్రత్యేక తెలంగాణ పోరు సాధించిన రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబానికే ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని ప్రజలు కోరుకుంటున్నారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌కు మద్దతిచ్చి చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని రవీందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టు మల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షుడు పొన్నం సంపత్, చిగురు మామిడి గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనకయ్య, నాయకులు పూదరి వేణు, సంజీవ్ కుమార్, బోయని ప్రవీణ్, కోనేటి రాములు, అందే సురేష్, కోతాటి కొమురయ్య, జిల్లెల్ల రమేష్, గట్టు ప్రశాంత్, బోయిన వేణు, బాలాచారి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక నియోజకవర్గానికి బీజేపి బిఆర్ఎస్ చేసింది శూన్యం

- ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరిచిన రఘునందన్‌రావు
- తొమ్మిదేళ్ల పాలనలో బిఆర్ఎస్ విఫలం
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రజా సంక్షేమం
- దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

దొల్తాబాద్, నవంబర్ 17, మనం న్యూస్: తొమ్మిది సంవత్సరాల పాలనలో బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు దుబ్బాక నియోజకవర్గానికి చేసిందేమీ లేదని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దొల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి, దొమ్మాట, ముత్యంపేట, లింగరాజుపల్లి, మధునగర్, ముబారస్‌పూర్, సూరంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు మాయమాటలు చెప్పి దుబ్బాక ప్రజలను మభ్యపెట్టి గెలిచి ఇచ్చిన హామీలను మర్చిపోవడం సిగ్గుచేటన్నారు. దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చసిన దివంగత నేత ముత్యంరెడ్డి పనులు తప్ప ఇప్పటి వరకు ఏమీ చేయలేదని వారు విమర్శించారు. దొల్తాబాద్ మండలంలో మహాత్మా జ్యోతిరావుపూలే కళాశాలతోపాటు ప్రతి గ్రామంలో డ్వాక్రా మహిళా భవనాలను, గ్రామ పంచాయతీ భవనాలను, రోడ్లను అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక బంగారు తెలంగాణ చేస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ మాట మర్చిపోయి రాష్ట్రంలో మాత్రం మందు షాపులో బెల్టు షాపులతో అభివృద్ధి చేశారని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇవ్వకపోవడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చారని విమర్శించారు. తొమ్మిదేళ్ల పాలనలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోకపోవడంతో చూడడానికి సిగ్గుచేటుగా ఉందన్నారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కంకణ బద్ధులై ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీతోపాటు దివ్యాంగులకు రూ. 6 వేల పింఛన్ అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మేనిఫెస్టో విడుదల చేయడంతో ఇరు పార్టీలకు చెమటలు పట్టే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, మాజీ అధ్యక్షులు దశరథరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు, మాజీ సర్పంచ్ భద్రయ్య, మాజీ ఎంపిటిసి మద్దెల స్వామితోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి ప్రచారం

దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం దుబ్బాక మున్సిపాలిటీలోని 16, 19 వార్డుల్లో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి విజయలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి సతీమణి చెరుకు అర్పిత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ఏర్పడగానే అమలు చేస్తుందని, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రూ. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్, బీజేపిలు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశాయన్నారు. కావున ప్రతి ఒక్కరు తమ ఓటును హస్తం గుర్తుకు వేసి శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

నేడు చేర్యాలకు సీఎం కేసీఆర్

- సభాస్థలిని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



చేర్యాల, నవంబర్ 17, (మనం న్యూస్) : చేర్యాల ప్రజల ఆకాంక్షల కోసం నేడు సీఎం కేసీఆర్ చేర్యాలకు రానున్నారని ఎమ్మెల్సీ, జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని మార్కెట్ పక్కన ఏర్పాటు చేసిన సభా స్థలిని పరిశీలించారు. శుక్రవారం ఎమ్మెల్యే, ఆర్టీసి చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, రైతు బంధు సమితి చైర్మన్ డాక్టర్ తాటికొండ రాజయ్య, స్థానికులతో కలిసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల జనగామలో సీఎం కేసీఆర్ సభ జరిగినా ఈ ప్రాంత వాసుల కోరిక మేరకు శనివారం చేర్యాలకు సీఎం కేసీఆర్ మధ్యాహ్నం 3 గంటలకు వస్తున్నారని, ఈ సభను ప్రజలంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. జన గామ నియోజకవర్గంలో గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని, కేసీఆర్‌కు బ్రహ్మాండంగా స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సిద్ధిపేట, గజ్వేల్‌లో జెండా ఎత్తితే ఇక్కడ జెండా ఎత్తారని, అక్కడ గజ్జె కడితే ఇక్కడ గజ్జెకట్టి పాటలు పాడి సీఎంకు మద్దతు

గా నిలిచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాగ స్వామ్యమయ్యారన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయమై జనగామ సభలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, మరోసారి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని, డివిజన్ సాధించు కుంటామన్నారు. గజ్వేల్‌కు సమీపంలో ఉన్న కేసీఆర్‌కు ఇక్కడి ప్రజలతో సన్నిహిత సంబంధం ఉందని, చేర్యాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను తెచ్చుకుందామన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని ఏవిధంగా ఆదరించారోఅలాగేతననుకూడాఆదరించాలనిఆయన కోరారు.

గజ్వేల్ గౌరవాన్ని పెంచిన కేసీఆర్

- లీడర్లు మారారు... బతుకులు మారలేదు
- కేసీఆర్ రాకతో మారిన బతుకులు
- కేసీఆర్ పాలనలో కరువు లేదు కర్ఫ్యూ లేదు
- ప్రతిపక్షాలకు ఓటేస్తే బతుకులు గోవిందానే
- కుకునూరుపల్లి ఎన్నికల సభలో మంత్రి హరీష్‌రావు

కొండపాక, నవంబర్ 17, (మనం న్యూస్): గజ్వేల్ గౌరవాన్ని పెంచిన కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని మంత్రి హరీరావు అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. కల్లబొల్లి మాటలు చెబుతూ ఎన్నికల ముందు వచ్చే ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. కేసీఆర్ రాకతో గజ్వేల్ దశ దిశ మారందని, బతుకులు మారాయన్నారు. కేసీఆర్ రాష్ట్రంలో సంపాదన పెంచి అందరికీ పంచారని, దశాబ్ద కాలం నుండి లీడర్లు మారారు కానీ ప్రజల బతుకులు మారలేదన్నారు. కారు కేసీఆర్ సారు వచ్చిన తర్వాతనే ఈ ప్రాంత అభివృద్ధి జరిగిందన్నారు. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్ వారి అభివృద్ధికి అనేక పథకాలను అమలు చేశారన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీటి సరఫరాతో మహిళల గోస తీర్చారన్నారు. రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి వచ్చేది లేదని, వారు డక్ ఔట్ కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ వారు వస్తే కరెంటు రాదని, కర్ణాటక చూస్తుంటే అర్థమవుతుందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే రేషన్ షాపుల్లో అందరికీ సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ఈ ప్రాంత కరువును పారదోలి కరువు లేక కర్ఫ్యూ లేకుండా చేసిన సీఎం కేసీఆర్‌కు మరోసారి గెలిపించాలని కోరారు. సౌభాగ్యలక్ష్మి కింద రూ. 3 వేలు అందిస్తామని, ఇప్పటికే 14 వేల కోట్ల రుణమాఫీ చేశామని, మరో నాలుగు వేల కోట్ల వడ్డీ మాఫీని ఎన్నికల కమీషన్ అనుమతిస్తే వెంటనే వేస్తామన్నారు. రైలు, గోదావరి నీళ్లు ఇంటి ముందు తెచ్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. జూటామాటలకు మోసపోతే గోసపడుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌దే వి రవిందర్, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ, భారత జాగృతి ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్, కుకునూరుపల్లి సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, లకుడారం సర్పంచ్ కనకవ్వ ఐలయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేంద ర్, రాగల దుర్గయ్య, కాచం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను రోడ్డున పడేసిన ఘనత కేసీఆర్‌ది

- కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుంది
- స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర
- ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్ణాటక మంత్రి దినేష్ గుండు రావు
- టిపిసిసి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభ రాణి

ధర్మసాగర్, నవంబర్ 17, మనం న్యూస్ : ధర్మసాగర్ మండలం పరిధిలోని మలక్‌పల్లి గ్రామంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు హాజరు కాగా టిపిసిసి ఉపాధ్యక్షులు బండ్రు శోభ రాణి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర

గడప గడప కు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథి కర్ణాటక మంత్రివర్యులు దినేష్ గుండు రావు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం జరిగిన కర్ణాటక సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు పథకాలను ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మాండమైన మెజార్టీతో ఓట్లు వేయడం జరిగినది, కర్ణాటక లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం మా ముఖ్యమంత్రి మొదటి క్యాబినెట్ మీటింగ్ లోనే ఆ 5 గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. ఈసారి తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను కూడా అధికారంలోకి రాగానే మొదటిసారి క్యాబినెట్ మీటింగ్‌లో తప్పకుండా అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన సింగపురం ఇందిర చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభ రాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 పథకాలు తప్పకుండా అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ఈరోజు ఇక్కడ ఉన్నటువంటి కడియం శ్రీహరి మహిళల పట్ల అనుచితమైన వాఖ్యలు చేస్తూ ఓడిపోతాను అనేటటువంటి భయంతో ఏమి మాట్లాడుతున్నాడో తెలియని దుస్థితిలో ఉన్నాడు కడియం శ్రీహరికి చెప్పేది ఒకటే మీరు మహిళలను వ్యక్తిగతంగా విమర్శించడం కాదు ప్రత్యక్షంగా రాజకీయంగా ఎదుర్కొనండి అంతేకానీ చౌకబారు మాటలు మాట్లాడుతూ మహిళలకు కించపరిచినట్లైతే ప్రజాక్షేత్రంలో మహిళలు బుద్ధి చెప్తారన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కేసీఆర్ ఈ గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, సరైన రోడ్డు మార్గం కానీ ఇవ్వలేదు, యువత లక్షల రూపాయలు పెట్టి చదువులు చదువుకొని ఉద్యోగ కల్పన లేక చిన్న చిన్న ఉద్యోగాలకు కూడా దరఖాస్తు పెట్టుకుంటూ వేలల్లో ఖర్చు పెడుతూన్నారు నిరుద్యోగ యువత ఉసురు తగులుతదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలతోపాటు కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోను తప్పకుండా అమలు చేస్తుందని తెలియజేస్తూ తనను స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పరకాలలో కాంగ్రెస్‌కి బిగ్ షాక్

- కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ బిఆర్ఎస్‌లో చేరిన ఎంపిటిసి..
- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా



పరకాల, నవంబర్ 16, మనం న్యూస్ : పరకాలలో కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ ఎంపిటిసి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రజినికర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారని, పరకాలలో గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మేనిఫెస్టోని మల్లికార్జున్ ఖర్గేకి అందజేసిన మరికంటి భవాని రెడ్డి

శ్రీనగర్ కాలనీ, నవంబర్ 17, మనం న్యూస్ : ప్రజల ఆకాంక్షకి శ్వేత పత్రమైన అభయహస్తం మేనిఫెస్టోని శుక్రవారం తాజ్ కృష్ణ ఓల్లో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవాని రెడ్డి అందజేసారు.

కొమ్మూరి విస్తృత ప్రచారం

బచ్చన్నపేట, నవంబర్ 17, మనం న్యూస్ : శుక్రవారం బచ్చన్నపేట మండలంలోని రామచంద్రాపూర్, కొన్నె, దబ్బగుంటపల్లి, లింగంపల్లి, మనసంపల్లె, సాల్వపూర్ గ్రామాలలో జనగామ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప రెడ్డి విస్తృత ప్రచారం చేపటారు. ప్రతి గ్రామంలో కోమ్మూరికి అనూహ్య స్పందన లభించింది. ఆరు గ్యారెంటీ ప్రతకాల మీనిఫెస్టోను వివరిస్తూ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. రామచంద్రాపూర్ గ్రామంలో సుమారు 150 మంది వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్‌లో కొమ్మూరి సమక్షంలో చేరారు. వారితో పాటు ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వసతులు ఏర్పాటు చేయాలి

- పోలింగ్ బూత్‌ను పరిశీలించిన అధికారులు

నర్మెట్ట, నవంబర్ 17, మనం న్యూస్ : పోలింగ్ కేంద్రాలలో వసతులు తప్పనిసరిగా కల్పించాలని అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా మార్కెటింగ్ డిప్యూటీ డైరెక్టర్ నరేందర్ అన్నారు. మండలంలోని పోలింగ్ బూత్‌లను అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించిన ఆయన వారికి పలు సూచనలు చేశారు. దివ్యాంగుల కోసం రాంపులు ఏర్పాటు చేయాలని విద్యుత్తు తాగునీరు మరుగుదొడ్లు, ఫర్నిచర్ల వసతులు కల్పించాలని కార్యదర్శులకు బిఎల్ఓ లకు సూచించారు. ఆయన వెంట పిఆర్ఏఈజీ ప్రదీప్, కార్యదర్శి కందకట్ల శ్రీధర్ బిఎల్‌వో లు చిర్రా వెంకట్ రెడ్డి, ప్రజ్ఞాపూర్ శ్వేతా తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

టేకుమట్ల, నవంబర్ 17, మనం న్యూస్ : టేకుమట్ల మండలం గరిమెళ్ళ పల్లి గ్రామానికి చెందిన చిట్టి రాజశేఖర్ 28 అనే వ్యక్తి ఇటీ వల మరణించగా గరిమెళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నల్లవెల్లి విజేందర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు ఆదేశం మేరకు వారి కు టుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి ఆ కుటుంబానికి ఎల్లవేళలా కాం గ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, డిసిసి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్, గ్రామ మాజీ సర్పంచ్ సోరుపాక సదానందం, గ్రామ శాఖ ప్ర, దాన కార్యదర్శి మద్దె ల కుమార్, ఉపాధ్యక్షులు నల్లబెల్లి మొండయ్య గ్రామ బీసీ సెల్ గ్రా మ శాఖ అధ్యక్షుడు పిట్టల రవీందర్, గ్రామ నాయకులు పిట్టల సు ధాకర్, వంగల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆర్

- ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

నర్మెట్ట, నవంబర్ 17, మనం న్యూస్ : ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అఖండ విజయం అని మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన పల్లా రాజేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసిఆర్ కు బహుమతిగా ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ బూటకపు మాటలు నమ్మవద్దని సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న కేసీఆర్ ని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలు వ్యాపార కేంద్రాలలో పాదయాత్రగా ప్రచారం నిర్వహించిన ఆయన డాక్టర్ మేకల రమేష్ ప్రథమ చికిత్స కేంద్రంలో పలువురికి సెతస్కోప్ తో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అమ్మ క్లినిక్ నిర్వాహకులు మేకల రమేష్ దంపతులను పార్టీలోకి రావలసిందిగా సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, ఇమ్మడి శ్రీనివాసరెడ్డి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్దిరాజు రెడ్డి, కోఆర్డినేటర్ నీరటిసుధాకర్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి మాలో శ్రీనివాస్, సర్పంచ్ రామలి శివరాజ్ గుప్తా, ఉప సర్పంచ్ ఉన్నారు.

పేదింటి పెళ్ళికి ఆర్థిక సహాయం

బచ్చన్నపేట, నవంబర్ 17, మనం న్యూస్ : శుక్రవారం కొన్నే గ్రామానికి చెందిన యాట నర్సయ్య - యాట నర్సవ్వల కూతురు యాట శిరీష వివాహానికి హాజరైన సర్పంచ్ వెంకట్ గౌడ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఎవరైనా ఆపదలో ఉన్నారని తనదృష్టికి వస్తే తప్పకుండా సహాయం చేస్తానని సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు.

వంగర, రంగయ్యపల్లి గ్రామాలలో పొన్నంకు జన నీరాజనం

బీమదేవర పల్లి, నవంబర్ 17, మనం న్యూస్ : మండలంలో ని వంగర, రంగయ్య పల్లి, మాణిక్యపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నం ప్రభాకర్ వంగ రలో నిర్వహించిన ప్రచారంలో పెద్ద ఎత్తున జనాలు ఆయనకు బ్రహ్మర థం పట్టారు. ముఖ్యంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో డప్పు చప్పుల్ల తో ఆడవారు బతుకమ్మ ఎత్తుకొని ఆయనకు స్వాగతం పలికారు. పొన్నం ప్రభాకర్ వారితో నడుస్తూ డప్పు వాయించారు చాలామంది జనం ఒకేసారి మీదికి రావడంతో కొద్దిగా అస్వస్థతకు గురయ్యారు. ఎక్కడ చూసినా జనమే కనబడుతూ అడుగడుగునా పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. చాలా మంది ప్రజలు ఆయనతో కరాచలనం చేయడానికి ఎగబడ్డారు. వంగరలో మాట్లాడుతూ సతీష్ బాబు నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఏ ఒక్క గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయలేదని దళిత బంధు ఒక్కరికైనా ఇచ్చారా అని గహలక్ష్మి కింద లక్ష రూపాయలు ఎవరికైనా ఇచ్చారా అని బీసీ బందు ఎంతమందికి వచ్చిందని విమర్శించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉండి ఈ నియోజకవర్గానికి ఏమీ చేయలేకపోయారని ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ మండల శాఖ ఆదరి శ్రీనివాస్, మంచాల తిరుపతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 200కు పైగా కార్యకర్తలతో స్వాగతం పలికారు. అంతేకాకుండా వివిధ పార్టీల నుండి 200కు పైగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. ప్రతి పల్లెలో పొన్నంకు ఘన స్వాగతం లభిస్తుంది. మాణిక్యపూర్‌లో కూడా ఎటు చూసినా జనమే నిలిచిపోయింది ఆయన రాక కోసం రాత్రి 9:30 దాకా ప్రజలు ఎదురుచూస్తున్నారు. మాణిక్య పూర్‌లో కూడా చాలామంది ఇతర పార్టీల నుండి కాంగ్రెస్లో చేరారు.

వర్ధన్నపేట నియోజకవర్గ ముదిరాజ్‌ల మద్దతు అరూరికే

వర్ధన్నపేట, నవంబర్ 17, మనం న్యూస్ : వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ముదిరాజ్ కులస్తుల పూర్తి మద్దతు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ కే నని అరూరి రమేష్ ని భారీ మెజార్టీతో గెలిపించడానికి ముదిరాజ్ కులస్తులు ముందు వరుసలో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ముదిరాజ్, మత్స్య కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న సమావేశానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై బిఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ముదిరాజ్ కులస్తులకు పెద్ద పీట వేశారని తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మత్తు చేసి ఉచితంగా చేప పిల్లలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మికులకు వాహనాలు సైతం అందించారాని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ముదిరాజ్ ల ఆత్మగౌరవం పెరిగిందని అన్నారు. ముమ్ముందు మరింత అభివృద్ధి సాధించేందుకు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసిసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చొప్పరి సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఉదయ్ కిరణ్, ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు, ముదిరాజ్ కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నన్ను గెలిపించండి, అండగా ఉంటా మీ సేవ చేసుకుంటా

- కుర్మ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో కడియం

లింగాల ఘణపురం, నవంబర్ 17, మనం న్యూస్ : నన్ను గేలుపిస్తే మీకు అండగా ఉంటూ సేవా చేసుకుంటానని బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వేడుకల భవనంలో జరిగిన కురుమల ఆత్మీయ సమ్మేళన సభకు అధిక సంఖ్యలో కురుమ కుల స్తులు హాజరై సాంప్రదాయ డోలు చప్పుల్లతో కోలాటాలతో కడియం శ్రీహరికి భారీ స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశానికి మండల అధ్యక్షుడు బండ చంద్రమోహన్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కురుమ కులస్తుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మన ముఖ్యమంత్రి కేసీఆర్ కురుమల కుల వత్తిని ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరికి గొర్లు అందజేశారన్నారు. ఇంకా కొంతమందికి ఎన్నికల తర్వాత అందిస్తారన్నారు. నేడు కురుమ సంఘం డోలు వాయిద్యాలు ఖ్యాతి కండాంతరాలను దాటింది అన్నారు. చుక్క సత్తయ్య ఒగ్గు కథ ద్వారా జాతి ఔన్నత్యాన్ని పెంపొందించారన్నారు. గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన దొడ్డి కొమరయ్య స్ఫూర్తిగా తెలంగాణ ఉద్యమం సాగింది అన్నారు. మండల కేంద్రంలో కోటి రూపాయలు వెచ్చించి దొడ్డి కొమురయ్య స్మార్గ భవన్ నిర్మిస్తానన్నారు. అదే విధంగా చుక్క సత్తయ్య స్వగ్రామమైన మాణిక్య పురంలో 40 లక్షల రూపాయల వ్యయంతో సుక్క సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. కురుమ కులస్తులలోని పేదలకు గహలక్ష్మి ద్వారా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తానన్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ బిజెపిని మాయమాటలు చెబుతాయని వారి మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది అన్నారు. నేను ప్రజా సేవ చేయడం కోసం వచ్చానని 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు అవినీతికి అక్రమాలకు పాల్పడలేదు అన్నారు. జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపిస్తే మీకు అండగా నిలుస్తానన్నారు. నన్ను గెలిపించి చూడండి అభివృద్ధి చేసి చూపిస్తానని మరోసారి విజ్ఞప్తి చేశారు. అనంతరం కురుమ సంఘం నాయకులు గొంగడిని కప్పి గొర్రె పిల్లల చేతుల పెట్టి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం మండల అధ్య క్షులు బండ చంద్రమౌళి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సం పత్, మాజీ సర్పంచ్ విజయభాస్కర్, గొరిగే మదర్, గవ్వల మల్లేష్, పా పయ్య, మాజీ వైస్ ఎంపీపీ చౌదర్పల్లి శేఖర్, ఎంపీటీసీ మాధవి కుమార్, వీరస్వామి, ఉపసర్పంచ్ కవిత వెంకటేష్, ఎంపిటిసి రేగు అంజయ్య, శ్రీశైలం, రేగ శ్రీశైలం, సాయి మల్లయ్య, శ్రీశైలం, బుచ్చిరాజు, కష్ణ, శీను, రా ములు, భాష, స్వామి, మల్లేష్, వీర సాయి మల్లేష్, తదితరులు పాల్గొన్నా రు. నెల్లూట్ల, కుందారం గ్రామాలలో అభ్యర్థి కడియం ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ ఫీవర్

- ఒక రాత్రికి రూ. 2 లక్షలు దాటిన హోటల్ రూం టారిఫ్‌లు

న్యూఢిల్లీ : క్రికెట్ వరల్డ్ కప్ తుది అంకానికి చేరడంతో మ్యాచ్ ఫీవర్ పీక్స్‌కు చేరింది. అహ్మదాబాద్లో ఆదివారం భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కు ప్రేక్షకాభిమానుల నుంచి విపరీతమైన డిమాండ్ నెలకొంది. మ్యాచ్ జరిగే రోజు రాత్రి హోటల్ రూంలకు డిమాండ్ ఎగబాకడంతో హోటల్ టారిఫ్లు భగ్గుమంటున్నాయి. మ్యాచ్ జరిగే రోజు నైట్ స్టేకు అహ్మదాబాద్లోని ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్స్లో రూం టారిఫ్స్ ఏకంగా రూ 2 లక్షలు పలుకుతున్నాయి.

ఇక ఇతర హోటల్స్ సైతం తమ టారిఫ్లు ఐదు నుంచి ఏడు రెట్లు పెంచేశాయి. వరల్ కప్ ఫైనల్కు భారత్ నుంచే కాకుండా దుబాయ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాల నుంచి కూడా ప్రేక్షకులు తరలివచ్చి మ్యాచ్ను చూసేందుకు క్యూ కడుతున్నారు. అహ్మదాబాద్లో త్రీస్టార్, ఫైవ్ స్టార్ హోటల్స్లో దాదాపు 5000 రూంలు ఉన్నాయి. నరేంద్ర మోదీ స్టేడియం కెపాసిటీ 1.2 లక్షల మంది కాగా, తాము 30,000 నుంచి 40,000 మంది వరకూ ఇతర ప్రాంతాల నుంచి మ్యాచ్ను వీక్షించేందుకు వస్తారని అంచనా వేస్తున్నామని ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ గుజరాత్ అధ్యక్షుడు నరేంద్ర సోమాని తెలిపారు.

హోటల్ రూంలకు డిమాండ్ పెరగడంతో రేట్లు కూడా పెరిగాయని చెప్పారు. గతంలో సాధారణ రేట్లకు లభ్యమయ్యే హోటల్ రూంలు ప్రస్తుతం రూ. 50,000 నుంచి రూ. 1.25 లక్షలు పలుకుతున్నాయని తెలిపారు. హోటల్స్ బుకింగ్ చేసుకునే ముందు ప్రజలు విమాన టికెట్లను బుక్ చేసుకుంటున్నారని, దీంతో అహ్మదాబాద్తో పాటు పరిసర ప్రాంతాల పట్టణాల్లోనూ హోటల్ రూంల రేట్లు విపరీతంగా పెరిగాయని తెలిపారు.

ఫైవ్ స్టార్ హోటల్కు సంబంధించి వివిధ హోటల్ బుకింగ్ సైట్లో ఆన్లైన్ రేట్లు ఒక రాత్రికి రూ. 2 లక్షలకు చేరుకున్నాయి. మ్యాచ్ జరిగే రాత్రి ఐటీసీ నర్మద, హయత్ రీజెన్సీ హోటల్ రూంలు ఆన్లైన్లో రూ. 2 లక్షలు మించాయి. నాన్ స్టార్ హోటల్ రూంలు సైతం ఈ క్రేజ్ను క్యాష్ చేసుకునేందుకు టారిఫ్లను ఐదు నుంచి ఏడు రెట్లు పెంచేశాయి.



ఫైనల్ ముందు వాయుసేన విన్యాసాలు.. బీసీసీఐ భారీ ఏర్పాట్లు!

వరల్ కప్‌లో అద్భుతమైన ఫామ్ కనబరిచిన టీమిండియా.. సూపర్ విజయాలతో ఫైనల్ చేరుకుంది. అదే సమయంలో మెగాటోర్నీ ఆరంభంలో తడబడినా ఆ తర్వాత పుంజుకున్న ఆస్ట్రేలియా కూడా అద్భుతమైన విజయాలతో ఫైనల్లో అడుగు పెట్టింది. ఈ రెండు జట్లు కూడా నవంబరు 19 వ తేదీన నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా వరల్ కప్ ట్రోఫీ కోసం తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసం బీసీసీఐ చాలా ఏర్పాట్లు చేస్తోంది. భారత ప్రధాని మోదీ కూడా ఈ మ్యాచ్ చూసేందుకు వస్తారని సమా చారం. అలాగే ఆస్ట్రేలియా ప్రధానిని కూడా ఈ మ్యాచ్ చూసేందుకు రావా లని ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఫైనల్ కోసం బీసీసీఐ ఎన్నో ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలోనే భారత వాయుసేన కూడా ఈ ఏర్పాట్లలో పాలుపంచుకుంటోందట. ఈ ఫైనల్కు ముందు జరిగే వేడుకల్లో భారత వాయుసేనకు చెందిన 'సూర్య కిరణ్' బృందం.. గగనతలంలో విన్యాసాలు చేయనుంది. ఈ విషయాన్ని భారత వాయుసేన ప్రకటించింది. ఈ బృందంలో 9 హాక్ ఎయిర్క్రాఫ్ట్ ఉంటాయట ఈ 9 విమానాలు కలిసి అద్భుతమైన విన్యాసాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తాయని తెలుస్తోంది. ఇక ఈ టోర్నీ లీగ్ దశలో ఓటమి లేకుండా సెమీస్ చేరిన భారత జట్టు.. వాంఖడే వేదికగా జరిగిన సెమీఫైనల్లో 70 పరుగుల తేడాతో కివీస్ను చిత్తు చేసింది. కోహ్లీ, అయ్యర్ సూపర్ సెంచరీలతో చెలరేగారు. అనంతరం మహమ్మద్ షమీ నిప్పులు చెరగడంతో కివీస్ బ్యాటర్లు తేలిపోయారు. అతను ఏకంగా 7 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. తాజాగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన రెండో సెమీఫైనల్ మ్యాచులో ఆస్ట్రేలియా పోరాడి గెలిచింది. సౌతాఫ్రికా నిర్దేశించిన 213 పరుగుల టార్గెట్ను ఛేదించడంలో కంగారూలకు మంచి ఆరంభమే దక్కింది. కానీ దాన్ని ఉపయోగించుకోవడంలో ఆసీస్ విఫలమైంది. అయితే ఎట్టకేలకు 47.2 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి ఫైనల్లో అడుగు పెట్టింది.

కంగారూలను తక్కువ అంచనా వేయొద్దు..

- ఆసీస్‌తో ఫైనల్‌పై గంభీర్ కీలక వ్యాఖ్యలు!

వరల్డ్ కప్ ఫైనల్కు సమయం దగ్గరపడింది. ఈ క్రమంలో కివీస్ను ఓడించిన టీమిండియా ముందుగా ఫైనల్లో అడుగు పెట్టగా.. సౌతాఫ్రికాపై థ్రిల్లింగ్ విక్టరీతో ఆస్ట్రేలియా కూడా ఫైనల్లోకి దూసుకొచ్చింది. అయితే ఆస్ట్రేలియా ఇంకా అంత బలంగా కనిపించడం లేదని టీమిండియా లెజెండ్ గౌతం గంభీర్ అభిప్రాయపడ్డాడు. సౌతాఫ్రికాపై థ్రిల్లింగ్ విక్టరీ చూసిన తర్వాత.. ఇంకా ఆసీస్ తమ బెస్ట్ క్రికెట్ ఆడటం లేదని గంభీర్ అన్నాడు. సఫారీలపై 213 పరుగుల ఛేజ్ను ఆసీస్ తలకు మించిన భారంగా మార్చుకుంది. ట్రావిస్ హెడ్ (68), డేవిడ్ వార్నర్ (29) ఇచ్చిన మంచి ఆరం భాన్ని సరిగా ఉపయోగించుకోలేక పోయింది. చివర్లో మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్ పట్టుదలగా ఆడి 8వ వికెట్కు 22 పరుగుల భాగ స్వామ్యం నెలకొల్పడంతో మూడు వికెట్ల తేడాతో విజయం సాధిం చింది. ఈ విజయంపై మాట్లాడిన గంభీర్.. 'సెమీఫైనల్లో ఆసీస్ జట్టు తమ బెస్ట్ ఆటతీరు కనబరిచిందని నేను అనుకోవడం లేదు. వాళ్లు ఇంకా చాలా బలహీనంగానే కనిపిస్తున్నారు' అని తేల్చి చెప్పాడు. 'అయితే నాకౌట్ మ్యాచులు గెలవడం ఎలాగో ఆసీస్కు బాగా తెలుసు. కాబట్టి ఫైనల్లో గెలవాలంటే భారత జట్టు కచ్చితంగా తమ బెస్ట్ ఆటను కనబరచాల్సిందే. ఈ లీగ్లో పది మ్యాచుల్లో భారత్ తమ ఎ-గేమ్ ఆడింది. అహ్మదాబాద్లో ఆసీస్ను ఎదుర్కొనే సమయంలో భారత్ ఫుల్ కాన్ఫిడెంట్గా ఉంటుందని కచ్చితంగా చెప్తా' అని గంభీర్ పేర్కొన్నాడు. కొంత తడబడుతున్నా కూడా ఆసీస్ను తక్కువ అంచనా వేయడం కరెక్ట్ కాదు. ఎందుకంటే లీగ్ ఆరంభంలో రెండు మ్యాచులు ఓడిన ఆసీస్.. ఆ తర్వాత ఓటమి లేకుండానే దూసు కొచ్చింది. వరుసగా 8 విజయాలతో ఫైనల్లో అడుగు పెట్టింది. ఇది ఆసీస్కు 8వ వరల్ కప్ ఫైనల్ కావడం గమనార్హం. భారత జట్టు ఇప్పటి వరకు పది విజయాలు సాధించి ఫైనల్లో నిలిచింది.

నీ కోసమే ఊపిరి తీసుకుంటున్నా..

కూతురు ఆరాధ్య బర్త్ డే సందర్భంగా మాజీ విశ్వ సుందరి, నటి ఐశ్వర్య రాయ్ ఎమోషనల్ అయ్యింది. గురువారం (నవంబర్ 16) ఆరాధ్య తన 12వ ఏట అడుగుపెట్టింది. ఈ సందర్భంగా ఆమెకు బచ్చన్ ఫ్యాన్స్, ఫ్యామిలీ మెంబర్స్, సినీ ప్రముఖుల నుంచి పుట్టిన రోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఇక కూతురు 12వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా ఐశ్వర్యరాయ్ భావోద్వేగానికి లోనయ్యింది. ఈ మేరకు ఇన్స్టాగ్రామ్లో ఎమోషనల్ నోట్ రాసుకొచ్చింది. 'హ్యాపీ హ్యాపీ హ్యాపీ బర్త్ డే మై డార్లింగ్ ఏంజెల్ ఆరాధ్య.. నిన్ను నేను అనంతంకు మించి ప్రేమిస్తున్నాను. నా జీవితంలో సంపూర్ణ ప్రేమ నువ్వు. నీ కోసమే నేను ఊపిరి పీల్చుకుంటున్నా. ఎల్లప్పుడు నీకు ఆ దేవుడి ఆశీర్వాదాలు ఉంటాయి. నువ్వు నా జీవితంలోకి వచ్చినందుకు ధన్యవాదాలు. నా అంత్యంత విలువైన ప్రేమవి నువ్వు.. ఐ లవ్ యూ ద మోస్ట్' అంటూ కూతురిపై ప్రేమ కురిపించింది. ప్రస్తుతం ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అలాగే అభిషేక్ బచ్చన్ కూడా కూతురికి బెస్ట్ విషెస్ తెలిపాడు. ఆరాధ్య చిన్ననాటి ఫొటో షేర్ చేశాడు. 'హ్యాపీ బర్త్ డే మై టిటిల్ ప్రిన్సెస్ ఐ లవ్ యూ మోస్ట్' అంటూ కూతురికి విషెస్ తెలిపాడు. కాగా ఆరాధ్య, ఐశ్వర్య రాయ్ బాండింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎప్పుడూ కూతురిని అట్టిపెట్టుకునే ఉంటుంది ఐశ్వర్య. అలాగే సోషల్ మీడియాలో చాలా అరుదుగే కనిపించే అభిషేక్ బచ్చన్ కూడా తరచూ ఆరాధ్యకు సంబంధించిన పోస్ట్స్ షేర్ చేస్తూ తండ్రిగా మురిసి పోతుంటాడు. కాగా 2007 నవంబర్ 20 ఐశ్వర్య- అభిషేక్ బచ్చన్ల వివాహం జరగగా.. నవంబర్ 16, 2011లో ఆరాధ్య జన్మించింది.

మనం సినిమా

manamcinema

క్యారెక్టర్ నచ్చితే ఎలాంటి మూవీలోనైనా నటిస్తా: వరలక్ష్మి శరత్‌కుమార్

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ ప్రధాన పాత్రల్లో 'అర్జున ఫల్గుణ' ఫేమ్ తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. ఈ సినిమాలో శ్రీకాంత్, వరలక్ష్మీ శరత్ కుమార్ కీలక పాత్రలు పోషించారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న సినిమా విడుదలవుతున్న సందర్భంగా వరలక్ష్మీ శరత్ కుమార్ మీడియాతో ముచ్చటించారు. 'నా కెరీర్లో ఎక్కువ పోలీస్ పాత్రలే వస్తున్నాయి. తమిళంలో చాలా చేశాను, కానీ తెలుగు ఆడియన్సుకు మాత్రం ఫస్ట్ టైమ్ పోలీస్ గెటప్లో కనిపిస్తున్నా. ప్రస్తుతం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్ ట్రెండ్ నడుస్తుంది. వాటిలో పోలీస్ ఆఫీసర్గానే కనిపించాలి. అయితే ప్రతి స్క్రిప్ట్ డిఫరెంట్గా ఉంటుంది. ఇది కూడా డిఫరెంట్గానే ఉంటుంది. తెలుగు ప్రేక్షకులకు కొత్తగా కనిపించాలని చాలా ట్రై చేస్తున్నా' అని ఆమె చెప్పారు. 'నేను కథే హీరోగా భావిస్తా. ఇందులో శ్రీకాంత్ గారు ఒక పోలీస్ ఆఫీసర్, నేనొక పోలీస్ ఆఫీసర్. ఇద్దరిలో ఒకరు క్రిమినల్ అయితే ఎలా ఉంటుంది..? పోలీసులపై పొలిటికల్ ప్రెజర్ ఏ విధంగా ఉంటుంద నేది ఈ మూవీ కాన్సెప్ట్. క్యాట్ అండ్ మౌస్ గేమ్లా థ్రిల్ చేసే సినిమా. చాలా ఇంట్రెస్టింగ్ స్క్రీన్ప్లే. ఈ సినిమా ఎలక్షన్ టైమ్లో రావడం మరింత ఆసక్తికరం. ఓటు గురించి అవగాహన కల్పించేలా లైన్ కూడా ఉంటుంది. 'నాయట్టు'కి రీమేక్ అయినా సినిమాలో చాలా మార్పులు చేశారు. ఇందులో నా క్యారెక్టర్ బాగా పెంచారు. ఈ చిత్రంలో నాకు స్మోకింగ్ చేయడం ఛాలెజింగ్గా అనిపించింది. ఇప్పటివరకు ఏ సినిమాలోనూ ఇలాంటి సీన్ చేయలేదు. అందుకే ఛాలెజింగ్గా అని పించింది. క్యారెక్టర్కు ఆ సీన్ కంపల్సరీ కాబట్టి చేయాల్సి వచ్చింది' అని వరలక్ష్మీ శరత్‌కుమార్ తెలిపారు. 'ఈ సినిమాలో యాక్షన్ కంటే మైండ్ గేమ్ ఎక్కువగా ఉంటుంది. పొలిటికల్ సిస్టమ్, పోలీస్ సిస్టమ్ గురించి చూపించాం. కానీ ఏ పార్టీకి సంబంధం ఉండదు. లింగిడి లింగిడి పాటకు మంచి రెస్పాన్స్ రావడం సంతోషంగా ఉంది. దర్శకుడు తేజ మార్ని చాలా క్వాలిటీగా తీశారు. మంచి క్యారెక్టర్స్ చేయడమే నా గోల్. వరలక్ష్మీ చాలా డిఫరెంట్గా చేసిందని ప్రేక్షకులు అనుకోవాలని కోరుకుంటా. లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు క్యారెక్టర్ నచ్చితే ఎలాంటి మూవీలోనైనా నటించడానికి రెడీ. సంక్రాంతికి నేను నటించిన హనుమాన్ విడుదలవుతోంది. కన్నడలో సుదీప్‌తో కలిసి మ్యాక్స్ చిత్రంలో నటిస్తున్నా. మరికొన్ని ప్రాజెక్టులు లైన్లో ఉన్నాయి. త్వరలోనే అనౌన్స్మెంట్స్ వస్తాయి' అని ఆమె వెల్లడించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.